వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఫిబ్రవరి 28, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ.. అక్రమ వలసదారుల తరలింపును తప్పుబట్టిన ఫెడరల్ కోర్టు



వాషింగ్టన్, ఫిబ్రవరి 26 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ వలసదారులను ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బ్రియాన్ మర్ఫీ ఈ మేరకు తీర్పు వెలువరించారు. అధికారం చేపట్టినది మొదలు అక్రమ వలసదారులపై ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ క్రమంలో వలసదారులను యూఎస్ నుంచి గ్వాటెమాలా, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. ఆ వలసదారులు దీనిపై కోర్టులో దావా వేయగా, తాజాగా న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయముంది.

# కేంద్రం సహకరిస్తే రాజకీయ పార్టీగా మార్పు

**సాయుధ పోరాటానికి ముగింపు పలుకుతామని మావోయిస్టు నేతల ప్రకటన**

**పీఎల్‌జీఏ రద్దుకూ సిద్ధమన్న అగ్రనేతలు.. సచివాలయంలో సీఎంతో కీలక భేటీ**

**కేంద్ర దృష్టికి అంశాన్ని తీసుకెళ్తానన్న సీఎం.. పునరావాసం, భద్రతపై ప్రభుత్వ హామీలు**

**ప్రజా జీవితంలో చట్టబద్ధంగా కొనసాగాలని నేతల అభిప్రాయం**

**ఆరోగ్యశ్రీ అమలు, రివార్డు అంశాలపై చర్చ.. జనజీవన స్రవంతిలో కలవాలని సూచన**



హైదరాబాద్: ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ముఖ్యమంత్రి ఒకవైపు, గతంలో ప్రజాస్వామ్య వ్యవస్థను తిరస్కరిస్తూ సాయుధ పోరాటాన్ని మార్గంగా ఎంచుకున్న మావోయిస్టు అగ్రనేతలు మరోవైపు... ఈ రెండు విభిన్న పంథాల ప్రతినిధులు ఒకే వేదికపై కలిసిన సంఘటన రాష్ట్ర రాజకీయ, భద్రతా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టు నేతలు తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించగా, ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అజ్ఞాత జీవితం గడిపిన మావోయిస్టు నాయకులు ఇటీవల అధికారుల సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే. వీరిలో కీలక పదవుల్లో ఉన్న నేతలు కూడా ఉండటం ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యతను తెచ్చింది. శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో వారు తమ భవిష్యత్ దిశపై విస్తృతంగా చర్చిస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కొనసాగించడం కంటే ప్రజా జీవితంలో చట్టబద్ధంగా ఉద్యమ పంథాను కొనసాగించాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే సాయుధ పోరాటాన్ని పూర్తిగా విరమించేందుకు సిద్ధమని, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ)ను కూడా రద్దు చేయగలమని వారు పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితుల్లో రాజకీయంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వాలు, ముఖ్యంగా కేంద్రం సహకారం అవసరమని స్పష్టం చేశారు. తగిన అనుకూల పరిస్థితులు కల్పిస్తే తమ సంస్థను రాజకీయ పార్టీగా మార్పు చేసేందుకు

(మిగతా 2వ పేజీలో)





## ఢిల్లీ మద్యం కేసులో సంచలన తీర్పు

# కేజ్రీవాల్, కవితకు విముక్తి

**దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం విధాన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు అగ్ర రాజకీయ నేతలపై నమోదైన అభియోగాలను విచారణ కోర్టు కొట్టివేస్తూ వారికి భారీ ఊరట కల్పించింది. దర్యాప్తు లోపాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన న్యాయస్థానం, సమర్పించిన ఆధారాలు న్యాయపరంగా నిలవలేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరలేచింది. తదుపరి న్యాయపోరాటం ఏ దిశగా సాగుతుందన్నది ఆసక్తిగా మారింది.**

ఆప్ అగ్రనేతలకు రౌజ్ అవెన్యూ కోర్టు భారీ ఊరట

సీబీఐ అభియోగాలు నిరాధారమంటూ కొట్టివేత

మనీశ్ సిసోదియా సహా మరో ఇరవై మందికి విముక్తి

లోపభూయిష్ట దర్యాప్తుపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసిన దర్యాప్తు సంస్థ

మనీలాండరింగ్ కేసు భవితవ్యంపై ఉత్కంఠ

తీర్పు అనంతరం భావోద్వేగానికి గురైన కేజ్రీవాల్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఢిల్లీ మద్యం విధాన కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సహా మొత్తం ఇరవైమూడు మందిపై నమోదైన అభియోగాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు శుక్రవారం కొట్టివేసింది. సరైన ఆధారాలు లేకుండా కేసులు నమోదు చేశారని వ్యాఖ్యానిస్తూ నిందితులందరికీ విముక్తి కల్పించింది. కోర్టు తన విస్తృత తీర్పులో కేంద్ర దర్యాప్తు సంస్థ సమర్పించిన సాక్ష్యాలు న్యాయపరమైన పరిశీలనకు నిలవలేదని స్పష్టం చేసింది. అభియోగపత్రంలో అనేక లోపాలు ఉన్నాయని, ప్రాథమిక ఆధారాలే సక్రమంగా సమర్పించలేదని

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్ కాంక్రీట్ జంగల్ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సికింద్రాబాద్‌లో కేంద్ర మంత్రి జి . కిషన్ రెడ్డి మీడియా సమావేశం**

**హైదరాబాద్ అభివృద్ధిపై ఘాటు విమర్శలు**



సికింద్రాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ నగర పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలతో హైదరాబాద్ "కాంక్రీట్ జంగల్"గా మారిపోతుందని వ్యాఖ్యానించారు. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే పారిశ్రామిక, ఐటీ, కమర్షియల్ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నప్పటికీ మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు మాత్రమే చెబుతున్నాయని, అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హైదరాబాద్ను సింగపూర్, లండన్‌లా అభివృద్ధి చేస్తామని చెప్పి అమలు చేయలేదని ఆరోపించారు.

**మౌలిక వసతులపై విమర్శలు**

హైదరాబాద్ రాష్ట్రానికి 70 శాతం రెవెన్యూ

(మిగతా 2వ పేజీలో)



## చిలుకూరు ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస**

**సీఎం రేవంత్, కేసీఆర్, కిషన్‌రెడ్డి సహా పలువురి సంతాపం**

**నేడు చిలుకూరులో అంత్యక్రియలు**



## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న

రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక

## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది: నారా లోకేశ్

**గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలేది లేదు**

**తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ**

**చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్**

**75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు యువకుడిలా పనిచేస్తారని ప్రశంస**



ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా – 2026' సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న 'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను,

(మిగతా 2వ పేజీలో)



## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

లిక్కర్ కేసులో క్లీన్‌చిట్‌పై కవిత

కుటుంబం ధైర్యంతోనే ముందుకు సాగానని వ్యాఖ్య

కేసులు ఒంటరిగా ఎదుర్కొన్నానని ఆవేదన

బీఆర్ఎస్ ఓటమిని తనపై మోపే ప్రయత్నమని ఆరోపణ

కొత్త పార్టీ ఆలోచనకు తీర్పు ఆశీర్వాదమన్న వ్యాఖ్య

# మద్యం కేసు వలన బీఆర్ఎస్ నష్టపోయింది

**కోర్టు తీర్పుతో కవితకు న్యాయం జరిగింది: కేటీఆర్**

**'అసత్య ప్రచారంతో ప్రతిష్ఠ దెబ్బతీసే ప్రయత్నమని విమర్శ**

**మీడియా కథనాలకే అధిక ప్రాధాన్యం పెరుగుతోందని వ్యాఖ్య**

**చివరికి న్యాయం గెలుస్తుందన్న విశ్వాసం వ్యక్తం**

**కేంద్ర ప్రభుత్వంపై కుట్ర ఆరోపణలు చేసిన పార్టీ నేతలు**



హైదరాబాద్: ఢిల్లీ మద్యం కేసు నేపథ్యంలో జరిగిన రాజకీయ పరిణామాలు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపాయని, అయితే రాజకీయంగా నష్టపోయింది మాత్రం భారాసేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పుతో కల్వకుంట్ల కవితకు న్యాయం జరిగినట్లు పేర్కొంటూ ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఢిల్లీ మద్యం కేసుపై కోర్టు ఇచ్చిన

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
శనివారం, ఫిబ్రవరి 28, 2026

# కేజ్రీవాల్, కవితకు విముక్తి





పేర్కొంది. ఒక సాక్షి వాంగ్మూలంలో పేరు ప్రస్తావన వచ్చిన ఆధారంగా అప్పటి ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయడం సముచితం కాదని వ్యాఖ్యానించింది. ఢిల్లీ ప్రభుత్వం రెండు వేల ఇరవై ఒకటిలో అమలు చేసిన మద్యం విధానం రూపకల్పనలో కుట్ర లేదా అవినీతి జరిగినట్లు నిరూపించే తగిన సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొంది. విధానం చట్టబద్ధమైన చర్చలు, పరిపాలనా ప్రక్రియలతోనే రూపొందించబడిందని స్పష్టం చేసింది. కొందరికి అనుకూలంగా విధాన మార్పులు చేశారన్న ఆరోపణలు దర్యాప్తు స్థాయిలోనే నిలిచిపోయాయని తెలిపింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో విచారణ సాగించిన అమలు సంస్థ కేసుపై కూడా ప్రభావం ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే తమ దర్యాప్తు స్వతంత్రమని, నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద తగిన ఆధారాలు సేకరించామని అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవర్గాలు ప్రస్తావిస్తున్నాయి. ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ వెంటనే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణలోని పలు అంశాలను దిగువ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని అప్పీల్‌లో పేర్కొంది. దీంతో కేసు తదుపరి దశపై ఉత్కంఠ నెలకొంది. తీర్పు వెలువడిన అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు సంబరాలు జరుపుకున్నాయి. కేజ్రీవాల్ నివాసం, పార్టీ కార్యాలయాల వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు. కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్ భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు. రాజకీయ కుట్రలో భాగంగానే తమపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కేంద్ర నాయకత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, చివరకు సత్యమే గెలిచిందని అన్నారు. ఈ కేసులో తాను ఆరు నెలలు, సిసోదియా రెండేళ్లపాటు జైలులో గడిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది రాజకీయ ప్రతీకార చర్యల ఫలితమని వ్యాఖ్యానించారు. కోర్టు మరో ముఖ్య ఆదేశంగా, సరైన ఆధారాలు లేకుండా ప్రభుత్వ అధికారిని నిందితుడిగా చేర్చిన సీబీఐ అధికారిపై సంస్థాగత దర్యాప్తు జరపాలని సూచించింది. దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను కాపాడాలంటే బాధ్యతాయుత చర్యలు అవసరమని స్పష్టం చేసింది. ఢిల్లీ మద్యం విధానం అమలు, ఉపసంహరణ, అనంతరం నమోదైన కేసులు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు రేపాయి. ఇప్పుడు ట్రయల్ కోర్టు తీర్పుతో కేసు కీలక మలుపు తిరిగినప్పటికీ, హైకోర్టు విచారణతో తుది ఫలితం ఏ విధంగా మలుపుతిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కేంద్రం సహకరిస్తే రాజకీయ పార్టీగా మార్పు



సిద్ధమని వెల్లడించడం సమావేశంలో కీలక అంశంగా నిలిచింది. ఈ విషయంపై స్పందించిన ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన సందర్భంగా ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కేంద్ర స్థాయిలో అనుమతి లభిస్తే అవసరమైన ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లే అవకాశముందని సూచించారు. అయితే తమ పరిధిలో లేని అంశాలపై వెంటనే హామీ ఇవ్వడం సాధ్యం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టులకు సంబంధించిన పునరావాస అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. ఇతర రాష్ట్రాల్లో లొంగిపోయిన వారికి అధిక రివార్డు సొమ్ము ఇస్తున్నారని, రాష్ట్రంలో కూడా ఆ దిశగా పరిశీలించాలని నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు, జీవనోపాధికి సంబంధించిన సహాయం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ సదుపాయాన్ని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న రివార్డు విధానాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూముల కేటాయింపు విషయంపై సాధ్యతపై పరిశీలన అవసరమని పేర్కొన్నారు. సంబంధిత అంశాలను కేబినెట్‌లో చర్చించి తగిన నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. రాజకీయ అంశాలపై ప్రభుత్వ సలహాదారులను, ఆర్థిక అంశాలపై సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయం తీసుకున్న మావోయిస్టు నేతలను ముఖ్యమంత్రి అభినందించారు. ఏ సమస్యకైనా హింస శాశ్వత పరిష్కారం కాదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుకోవచ్చని గుర్తుచేశారు. లొంగిపోయిన వారికి అవసరమైన భద్రత కల్పించే విషయంలో ఎలాంటి లోపం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అనేక మంది మావోయిస్టులు లొంగిపోవడం గమనార్హమని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలు, సహాయక చర్యలు, భద్రతా భరోసా వంటి అంశాలు చూసి మరిన్ని నాయకులు కూడా సాధారణ జీవితాన్ని ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం లొంగిపోయిన వారిలో చాలా మంది సామాన్య జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం మావోయిస్టు నేతలు ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బాహ్య ప్రపంచంలోకి వచ్చిన తర్వాత సున్నితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మొత్తం మీద ఈ భేటీ, సాయుధ పోరాటం నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు మారుతున్న సంకేతంగా రాజకీయ, భద్రతా వర్గాల్లో చర్చకు దారితీసింది.

# హైదరాబాద్ కాంక్రీట్ జంగల్ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



ఇస్తున్నప్పటికీ నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. వర్షం పడితే రోడ్లు నదుల్లా మారుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు తాగునీటితో కలుస్తోందని ఆరోపించారు. జిహెచ్ఎంసి ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందని, కాంట్రాక్టర్లు చెల్లింపుల కోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. గతంలో జిహెచ్ఎంసి ఖాతాల్లో నిల్వలు ఉండేవని, ఇప్పుడు వేల కోట్లు అప్పులు చేస్తున్నారని అన్నారు.

### మెట్రో, ఎంఎంటీఎస్‌పై వ్యాఖ్యలు

మెట్రో రెండో దశ పనులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి డీపీఆర్ పంపలేదని తెలిపారు. డీపీఆర్ లేకుండా కేంద్రం ఆమోదం ఇవ్వదని స్పష్టం చేశారు. పాత, కొత్త మెట్రో లైన్ల సమగ్ర ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. ఎంఎంటీఎస్ రెండో దశ పనులు సుమారు ₹1100 కోట్లతో ప్రారంభించామని, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌యాదాద్రి ఎంఎంటీఎస్ పనుల టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో భూమి పూజ జరగనుందని చెప్పారు.

### రైల్వే అభివృద్ధి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను సుమారు ₹720 కోట్లతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి ₹350 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

### రీజినల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షాళన

రీజినల్ రింగ్ రోడ్‌కు కేంద్రం 50 శాతం నిధులు కేటాయించిందని, భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని అన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో పేదలను నిరాశ్రయులను చేయకూడదని, ఇప్పటికే ఉన్న రిటైనింగ్ వాల్ పరిధిలోనే సుందరీకరణ చేయాలని సూచించారు.

### ఇతర అంశాలు

రైల్వే ఎలివేటెడ్ కారిడార్లకు భారీ ప్రణాళికలు ఉన్నాయని, హైదరాబాద్‌చెన్నై, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌పుణే మార్గాల్లో కొత్త రైల్వే లైన్లకు సుమారు ₹1.5 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 2028 నాటికి పనులు ప్రారంభించే లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలు నిర్వర్తించాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మీడియా సమావేశం: హైదరాబాద్ అభివృద్ధిపై ఘాటు విమర్శలు సికింద్రాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ నగర పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలతో హైదరాబాద్ "కాంక్రీట్ జంగల్"గా మారిపోతుందని వ్యాఖ్యానించారు. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే పారిశ్రామిక, ఐటీ, కమర్షియల్ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నప్పటికీ మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు మాత్రమే చెబుతున్నాయని, అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హైదరాబాద్ను సింగపూర్, లండన్‌లా అభివృద్ధి చేస్తామని చెప్పి అమలు చేయలేదని ఆరోపించారు.

### మౌలిక వసతులపై విమర్శలు

హైదరాబాద్ రాష్ట్రానికి 70 శాతం రెవెన్యూ ఇస్తున్నప్పటికీ నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. వర్షం పడితే రోడ్లు నదుల్లా మారుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు తాగునీటితో కలుస్తోందని ఆరోపించారు. జిహెచ్ఎంసి ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందని, కాంట్రాక్టర్లు చెల్లింపుల కోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. గతంలో జిహెచ్ఎంసి ఖాతాల్లో నిల్వలు ఉండేవని, ఇప్పుడు వేల కోట్లు అప్పులు చేస్తున్నారని అన్నారు.

### మెట్రో, ఎంఎంటీఎస్‌పై వ్యాఖ్యలు

మెట్రో రెండో దశ పనులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి డీపీఆర్ పంపలేదని తెలిపారు. డీపీఆర్ లేకుండా కేంద్రం ఆమోదం ఇవ్వదని స్పష్టం చేశారు. పాత, కొత్త మెట్రో లైన్ల సమగ్ర ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. ఎంఎంటీఎస్ రెండో దశ పనులు సుమారు ₹1100 కోట్లతో ప్రారంభించామని, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌యాదాద్రి ఎంఎంటీఎస్ పనుల టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో భూమి పూజ జరగనుందని చెప్పారు.

### రైల్వే అభివృద్ధి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను సుమారు ₹720 కోట్లతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి ₹350 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

### రీజినల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షాళన

రీజినల్ రింగ్ రోడ్‌కు కేంద్రం 50 శాతం నిధులు కేటాయించిందని, భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని అన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో పేదలను నిరాశ్రయులను చేయకూడదని, ఇప్పటికే ఉన్న రిటైనింగ్ వాల్ పరిధిలోనే సుందరీకరణ చేయాలని సూచించారు. రైల్వే ఎలివేటెడ్ కారిడార్లకు భారీ ప్రణాళికలు ఉన్నాయని, హైదరాబాద్‌చెన్నై, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌పుణే మార్గాల్లో కొత్త రైల్వే లైన్లకు సుమారు ₹1.5 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 2028 నాటికి పనులు ప్రారంభించే లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలు నిర్వర్తించాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# చిలుకూరు ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**నేడు చిలుకూరులో అంత్యక్రియలు**

మొయినాబాద్: చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చ కుడు, ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందరరాజన్ (90) కన్నుమూశారు. అనారోగ్యం బారిన పడిన ఆయన ఐదేళ్లుగా ఇంటికే పరిమితమయ్యారు. శుక్రవారం మధ్యా హ్నం అస్వస్థతకు గురికాగా, భాస్కర ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్టు తెలిపారు. వెంకటరాఘవాచారి కోమలమ్మ దంపతులకు 1938 జూలై 4న సౌందరరాజన్ జన్మించారు. ఆయన బా ల్యం చెన్నైలో గడిచింది. 10వ తరగతి వరకు అక్కడే చదివా రు. ఇంటర్ నుంచి పై చదువులు హైదరాబాద్‌లో పూర్తి చేశా రు. ఎంకామ్, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన అనంతరం ఉపాధ్యా య వృత్తిలో చేరారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్ డీ పూర్తిచేసి అక్కడే ప్రొఫెసర్‌గా చేరారు. వర్సిటీలో కీలక పదవులు నిర్వహించారు. చివరగా వర్సిటీ రిజిస్ట్రార్‌గా 1999 వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు.సౌందరరాజన్‌కు లక్ష్మీనరసింహన్, రంగరాజన్, మురళీధరన్ కుమారులు. ఆయన భార్య వసుమతి 2018లో మరణించారు.

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మద్యం కేసు వలన బీఆర్ఎస్ నష్టపోయింది

తీర్పు నేపథ్యంలో శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన, ఈ కేసును రాజకీయంగా వినియోగించుకున్నారని విమర్శించారు. మద్యం కుంభకోణం అనే పేరుతో ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఆ కేసు చుట్టూ సృష్టించిన రాజకీయ వాతావరణం కారణంగా ఎన్నికల సమయంలో తమ పార్టీకి ప్రతికూల ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఇదే తరహాలో తమ పార్టీ నాయకులపై నమోదైన కేసులన్నీ కూడా అబద్ధాలు, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు, కల్పిత కథనాలేనని త్వరలో స్పష్టమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, భాజపా నేతలు బాధ్యతారహితంగా ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు కల్పించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. సత్యం వెలుగులోకి వచ్చే వరకు అసత్య ప్రచారమే ప్రబలంగా కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. అసత్యాలు, కుట్రపూరిత ఆరోపణలను వివిధ మాధ్యమాల ద్వారా మరింత విస్తరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా ప్రచారం సాగుతోందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తూ సాక్ష్యాల కంటే ఆరోపణలకే ప్రాధాన్యం పెరిగి, న్యాయ ప్రక్రియ కంటే మీడియా కథనాలే ఎక్కువ ప్రాచుర్యం పొందుతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అయితే చివరికి న్యాయం తప్పకుండా గెలుస్తుందనే నమ్మకం తమకు ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం కేసులో తీర్పు అనుకూలంగానే ఉంటుందని భారాస అధినేత కేసీఆర్ ముందుగానే పేర్కొన్నారని పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యర్థులను అణచివేయాలనే ఉద్దేశంతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పలు కేసులను రూపుదిద్దిందని ఆయన ఆరోపించారు. ఆ కుట్రలు ఒక్కొక్కటిగా విఫలమవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే మనీశ్ సిసోదియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై నమోదైన కేసులు రాజకీయ కక్ష సాధింపులో భాగమని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**లిక్కర్ కేసులో క్లీన్ చిట్‌పై కవిత**

హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తాను గతంలో చెప్పినట్టుగానే కడిగిన ముత్యంలా బయటకు వస్తానని, అదే విధంగా కోర్టు తీర్పు వెలువడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మద్యం పాలసీ కేసులో నిందితులుగా పేర్కొన్న వారందరికీ కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని ఆమె స్వాగతించారు. లిక్కర్ కేసుపై సీబీఐ కోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ కేసు కారణంగా ఐదున్నర నెలల పాటు పిల్లలు, కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలిపారు. ఆ సమయంలో తీవ్ర బాధ, అవమానాలు, వ్యక్తిత్వ హననం ఎదుర్కొన్నానని చెప్పారు. ఎన్ని కోట్లు ఇచ్చినా తాను అనుభవించిన అవమానానికి, కోల్పోయిన సమయానికి విలువ కట్టలేమని వ్యాఖ్యానించారు. కుటుంబం ఇచ్చిన ధైర్యం వల్లే కన్నీళ్లు దిగమింగుకుని ముందుకు సాగానని వెల్లడించారు. ప్రజా సేవ చేసే తన సంకల్పానికి ఈ కేసులు ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకి కావని స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ అభినందనలు తెలిపినప్పటికీ, మరోవైపు ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమనే భావన వచ్చేలా వ్యాఖ్యలు చేశారని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌పై కక్ష సాధింపులో భాగంగానే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు.

## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది: నారా లోకేశ్



సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు.

### 75 ఏళ్ల యువకుడు చంద్రబాబు

ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని, ఆయన టేబుల్ వద్దకు తీసుకొచ్చే శక్తి అమోఘమని ప్రశంసించారు.

# భావోద్వేగ దుర్వినియోగం మరియు ట్రామా కనిపించని గాయాలు - కానీ లోతైన ప్రభావాలు

## సైకాలజికల్ కౌన్సిలర్ రాధికా సోమ



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 27 : దుర్వినియోగం అనే మాట వినగానే మనకు ముందుగా శారీరక హింసే గుర్తుకు వస్తుంది.కానీ కనిపించని మాటలతో జరిగే దుర్వినియోగం మనసుపై మరింత లోతైన గాయాలు చేస్తుంది .దీనినే భావోద్వేగ దుర్వినియోగం అంటారు.భావోద్వేగ దుర్వినియోగం బయటకు స్పష్టంగా కనిపించదు.అందుకే చాలాసార్లు అది చిన్న విషయంగా భావించబడుతుంది.కానీ మనోవిజ్ఞానం స్పష్టంగా చెబుతుంది. ఇది ట్రామాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన దుర్వినియోగ రూపం.

### భావోద్వేగ దుర్వినియోగం అంటే ఏమిటి?

ఒక వ్యక్తి యొక్క ఆత్మగౌరవం, భావోద్వేగ భద్రత వ్యక్తిత్వాన్ని నెమ్మదిగా క్షీణింప చేసే ప్రవర్తనే భావోద్వేగ దుర్వినియోగం.

### భావోద్వేగ దుర్వినియోగం లక్షణాలు:

గ్యాస్ లైటింగ్:"నువ్వు ఎక్కువగాఆందోళన చెందుతున్నావు" అది ఎప్పుడూ జరగలేదు"అంటూ నీ నిజాన్ని నీవే అనుమానించేలా చేయడం.దీనివల్ల వ్యక్తులు తమ జ్ఞాపకశక్తి,భావాలు,నమ్మకాలు,తర్కాన్ని కోల్పోతారు.

### భావోద్వేగ నిర్లక్ష్యం :

ప్రేమ ,మద్దతు ,ఆత్మీయత లేకపోవడం.దీనివల్ల విభజన భావనలు,నిర్లక్ష్య బాధ , భయం మరియు భావోద్వేగ శూన్యత ఏర్పడుతుంది. వాక్యపూరిత అవమానం:నిరంతర విమర్శ,అవమానం,అవగాహన లేకపోవడం.దీనివల్ల తక్కువ ఆత్మవిశ్వాసం మరియు తక్కువ విలువ భావన ఏర్పడతాయి.అంతేకాకుండా సైలెంట్ ట్రీట్మెంట్, నియంత్రణ, భయపెట్టడం, ప్రేమ షరతులతో ఇవ్వడం. ఇది ఒక్కసారిగా జరగదు పునరావృతమయ్యే విధానం వల్లే ఇది ప్రమాదకరంగా మారుతుంది.

### భావోద్వేగ దుర్వినియోగం ట్రామాకు ఎలా దారితీస్తుంది?

భావోద్వేగ దుర్వినియోగం వల్ల మన నాడీ వ్యవస్థ సుదీర్ఘంగా ఒత్తిడిలో ఉంటుంది.భావోద్విక దుర్వినియోగం తరచుగా జరిగితే..మెదడులోని భావోద్వేగ ప్రక్రియలతో సంబంధం కలిగి ఉండే అమిగ్దల ఎప్పుడు చురుకుగా ఉంటుంది.శరీరం నిరంతరం ఒత్తిడి హార్మోన్లను విడుదల చేస్తుంది.

నిరంతర హింస వ్యక్తిని భయం, ఆందోళన, స్థబ్దుగా ఉండడం లేదా అనుకూలత స్థితిలో ఉంటుంది. ప్రేమ లేదా మద్దతు కోల్పోవడం,భద్రత కోల్పోవడం లాంటి మానవ సంబంధ గాయాలు ఏర్పడతాయి. భావోద్వేగ దుర్వినియోగం బాల్యంలో లేదా సన్నిహిత సంబంధాల్లో జరగడం వల్ల కాంప్లెక్స్ ట్రామా ఏర్పడుతుంది.

### భావోద్వేగ దుర్వినియోగం వల్ల కలిగే మానసిక ప్రభావాలు:

తీవ్రమైన స్వీయ సందేహం,తక్కువ ఆత్మగౌరవం ఆందోళన డిప్రెషన్,భావాలను వ్యక్త పరచలేని స్థితి, ఎప్పుడు తప్పు చేస్తానేమో అనే భయం ఇతరులను నమ్మలేకపోవడం,లోపల నిరంతరం విమర్శించే అంతర్గత స్వరం.

### బాల్యంలో భావోద్వేగ దుర్వినియోగం - దీర్ఘకాల ప్రభావాలు:

ఎలాగైనా ప్రేమను సంపాదించుకోవాల్సిందే, ఎమోషన్స్ ప్రమాదకరం,నా అవసరాలకు విలువ లేదు అని నేర్చుకుంటారు. దీనివల్ల వీరు పెద్దయ్యాక, ఆరోగ్యకరంగానే సంబంధాలను అంగీకరిస్తారు. హద్దులు పెట్టలేరు. భావోద్వేగంగా అనాథలుగా మిగిలిపోతారు.నియంత్రణలో ప్రేమగా పొరబడుతారు.

### గణాంక సమాచారం

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం (NFHS) సుమారు 13% వివాహిత మహిళలు బావోద్వేగ హింస ను అనుభవించారని తెలిపారు.అమెరికన్ సైకాలజికల్ అసోసియేషన్ ప్రకారం బాల్యంలో భావోద్వేగ దుర్వినియోగం ఎదుర్కొన్న వారిలో డిప్రెషన్ ప్రమాదము 2-3 రెట్లు ఎక్కువ .భారతదేశంలో జరిగిన అధ్యయనాల ప్రకారం గృహహింస కేసుల్లో 80 శాతం వరకు భావోద్వేగ దుర్వినియోగం కూడా ఉంటుంది కానీ అది అధికారికంగా నమోదు కాలేక పోతుంది.

### స్వస్థత సాధ్యమేనా?

అవును.కానీ దానికి మొదటి అడుగు- ఇది దుర్వినియోగమే అని అంగీకరించడం. స్వస్థతలో ముఖ్యమైన దశలు: స్వీయ నిందను వదలడం, బాగోదేగ భద్రతను మళ్ళీ నేర్చుకోవడం

అంతర్గత విమర్శన స్వరాన్ని గుర్తించడం. ఆరోగ్యకరమైన హద్దులు నిర్మించడం,ట్రామ ఇన్ఫార్మ్డ్ కౌన్సిలింగ్ పొందడం, స్వస్థత అంటే గతాన్ని మర్చిపోవడం కాదు - ఇప్పుడు నేను సురక్షితంగా ఉన్నాను అని మన నాడి వ్యవస్థకు నేర్పడం.

భావోద్వేగ దుర్వినియోగం మనిషిని మౌనంగా మారుస్తుంది. ట్రామ ఆ మౌనాన్ని కొనసాగిస్తుంది కానీ, నా బాధ నిజమే ,నా అనుభవానికి విలువ ఉంది" అని గుర్తించినప్పుడు స్వస్థత ప్రారంభమవుతుంది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీ విఠల-రుక్మిణి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి27 (వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ మరియు షాపూర్ నగర్ ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ విఠల రుక్మిణి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సత్తురి ఆంజనేయులు గౌడ్



హైదరాబాద్ ; ఫిబ్రవరి 27 ( వాయిస్ టూ డే): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వెల్దండి గ్రామానికి చెందిన సత్తురి ఆంజనేయులు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య బిసి భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు, బిసి నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీల వెంకటేష్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బిసిల సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... ఆర్ కృష్ణ న్న చేసిన ఎన్నో ఉద్యమాల వల్ల ఈరోజు బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్ కాగలిగారని గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ లో పసిపాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూల్ లో ఆర్.కృష్ణన్న చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి దిగివచ్చిన పోలీసులు సంఘటనకు బాధ్యులైన ముగ్గురిని అరెస్టు చేశారని అన్నారు. ఆర్ కృష్ణన్న ,అరుణ్ బాబు, నీలా వెంకటేష్ నాయకత్వంలో బీసీల సమస్యలపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని తెలిపారు.ఆర్. కృష్ణన్న తనపై గల నమ్మకశీతో ఈ పదవిని అప్పగించిన ఆర్. కృష్ణయ్య కు మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగర్ కర్నూల్ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్



హైదరాబాద్: ఫిబ్రవరి 27;( వాయిస్ టూ డే): నాగర్ కర్నూల్ లోమల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన రజకుల దంపతుల పసిపాప మృతికి కారుకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా బాణాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబం పై దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ ఘటన పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో దళితులకు, బిసిలకు భద్రత లేదనీ,నాగర్ కర్నూలులో పసిపాప పై అమానుషంగా వ్యవహరించారనీ బాణాల అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు నాయకత్వంలో అన్ని సంఘాలను ఒక్కటి చేసి మేం అందరం ఒక్కటై ఉద్యమం చేపడితే మీరు ఎక్కడ ఉంటారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం , మంత్రులు సరైన రీతిలో స్పందించడం లేదనీ, ప్రభుత్వం సమస్యను పక్కదారి పట్టించేందుకు చూస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కారంచేడు సంఘటన గుర్తు చేశారు. 1985 జూలై 15న కారం చేడులో దళితులపై దాడి జరిగింది. ఖమ్మ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు తాగునీటి సమస్య కోసం 6 మంది దళితులపై దాడి ఊచకాలు కోసి చంపడం జరిగింది. దళితులపై దాడులకు వ్యతిరేకంగా కత్తి పద్మారావు దళిత మహా సభ నిర్వహించారు. అప్పటి మానవ హక్కుల కమిషన్ చైర్మన్ బొజ్జా తారకం తన పదవికి రాజీనామా చేసి దళితులకు కోసం పోరాటాన్ని ఉదృతం చేశాడు.అదే విధంగా 1991 ఆగస్టు 6 న గుంటూరు జిల్లా చుందూరులో దళితులను భూముల పంచాయతీలో రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులు ఎనిమిది మంది దళితులను ముక్కలు ముక్కలుగా నరికి చంపి కాలువలో పడేశారు. దీంతో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దళిత ఉద్యమం మొదలై బీసీ ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వనికి వ్యతిరేకంగా పోరాడి ప్రభుత్వాన్ని గద్దె దించరని ఆయన గుర్తు చేసారు. ఇప్పుడు ఈ నాగర్ కర్నూల్ ఘటనలో కూడా ఈ రోజు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు అందరం ఏకమై ఆర్. కృష్ణన్న ఆధ్వర్యంలో అన్ని సంఘాలు ఈ దాడులకు వ్యతిరేకంగా ముందుకొస్తున్నారనీ ఈ ఉద్యమం ఉదృతమైతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని హెచ్చరించారు.



# విష్ణు పుష్కరిణిలో చక్రతీర్థం

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. పదవ రోజు మహా పూర్ణాహుతి,చక్ర తీర్థం నిర్వహించారు అర్చకులు... లక్ష్మీ సమేత నరసింహుడిని ఆలయం నుండి కొండపైన విష్ణు పుష్కరిణి వరకు ప్రత్యేక సేవ పై తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు... పూజల అనంతరం విష్ణు పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టం అర్చకులు శా స్రోక్తముగా నిర్వహించారు.. ఆలయ అధికారులు భక్తులు చక్రతీర్థ స్థానాలు ఆచరించారు.. ఆ విధంగాస్వామి అమ్మవార్లకు చక్రతీర్థ స్థానం ముగిసింది. అలాగే ఫిబ్రవరి 18వ తేదీన స్వస్తివాచనం తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు రేపటి మార్చి 28వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకం తో ముగియనున్నాయి.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్‌గా బట్టమేకల లింగం యాదవ్



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 27 : తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యాలయ కో-ఆర్డినేటర్‌గా బట్టమేకల లింగం యాదవ్‌ను పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నియమించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని తీన్మార్ మల్లన్న, స్వయంగా లింగం యాదవ్‌కు అందజేశారు. పార్టీ బలోపేతానికి, రాష్ట్ర కార్యాలయ వ్యవహారాలను సమన్వయం చేస్తూ సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆయన సూచించారు.

బట్టమేకల లింగం యాదవ్ పార్టీ ఆవిర్భావం నుంచి నిబద్ధతతో పనిచేస్తూ నాయకత్వానికి విశ్వాసాన్ని పొందిన కార్యకర్తగా గుర్తింపు పొందారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన కృషి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా కార్యకలాపాలను సమర్థంగా నడిపించాలని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నియామకంపై పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ లింగం యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరి శంకర్ గౌడ్,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,యువజన విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్,రాష్ట్ర నాయకులు బయ్యా వెంకటేష్ యాదవ్,రంగన్న తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# లార్వెన్ బాడ్మింటన్ అకాడమీను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే ) : 129 - సూరారం డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ లో కాలనీలో రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రవీష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ని బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శారీకర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడ పట్ల ఆసక్తిని కనబరిచినట్లయితే శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, శ్రీనివాస్, అమృతా, బషీరుద్దీన్, అజయ్, సిద్దు, మన్నె గుణేష్, గుమ్మడి ప్రసాద్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సిద్దార్థ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జీడిమెట్ల డివిజన్ మహిళలు కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ మహిళలు నిన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ఆయనతో చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన తీసుకుంటున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హన్మంతన్న మహిళలతో వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు నుండి వినతులను స్వీకరించి స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముత్తంగిలో రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మైనార్టీ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో నిర్వహణ

పటాన్ చెరు (వాయిస్ టుడే) : ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే రంజాన్ పవిత్రం మాసం సందర్భంగా నిరుపేదలకు బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని రామరాజునగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, మెరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు పేద ప్రజలు సపాయి కార్మికులకు మొత్తం 400 మందికి నిత్యవసర వస్తువులు మరియు పండగ సామాన్లు పంపిణీ

### టిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు మండల మైనార్టీ విభాగమ అధ్యక్షుడు ఆబిద్,

పటాన్ చెరు (వాయిస్ టుడే) : 45 మందికి దివ్యాంగులకు మరియు ముత్తంగి గ్రామంలోని ఒంటరి మహిళలు పేద ప్రజలు సపాయి కార్మికులకు మొత్తం 400 మందికి గత ఎనిమిది సంవత్సరాలుగా రంజాన్ మాసంలో 25kg బియ్యము పలు రకాల నిత్యవసర వస్తువులు మరియు పండగ సామాన్లు పంచిపెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. ముత్తంగి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు మండల మైనార్టీ విభాగమ అధ్యక్షుడు ఆబిద్, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకుడు ఉపేందర్, శ్రీకాంత్ గౌడ్, మేరాజ్ ఖాన్, టి యం డి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్, కమురుద్దీన్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి ని , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి నూతన మున్సిప ల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం.**

**- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి)**



**భువనగిరి నూతన తహిసీల్దార్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్ మహమ్మద్ అతహర్ తదితరుల దృశ్యం.**

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి)

# ముందుగా మనం భారతీయులం

## గీతం ఫెస్ట్‌లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను

పటాన్ చెరు (వాయిస్ టుడే): మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా-నిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మన విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు.

ఆధునిక పోకడలు (ట్రెండ్) ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి (మైండ్ సెట్) మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువకూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు. అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం (ఈగో),




ఒత్తిడి (స్ట్రెస్), లేదా మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. 'కల్తీకి ఏదీ అనర్హం కానట్టు' వ్యవస్థ తయారైందని, చివరకు మనం తినే పళ్ళు కూడా కల్తీ కావడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. యువత సంఘటితమై, నడుం బిగించి కల్తీ నిరోధానికి ఉద్యుక్తులు కావాలని బోయపాటి సూచించారు.

సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ-1 చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు. ఇదే సమయానికి మరో కార్యక్రమం ఉన్నా, కేవలం గీతంతో ఉన్న అనుబంధమే ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిందన్నారు. మున్ముందు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, వీలునుబట్టి తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఆయనను వేదికపైకి ఆహ్వానిస్తూ, విద్యార్థి సంధానకర్తలు చేసిన సంభాషణపై వివరణ ఇస్తూ, గాలిలో సుమోలు లేచినా, నిజమైన యుద్ధ ట్యాంకు పైనుంచి హీరో దిగినా, ఆయా పాత్రలు, సన్నివేశాలు, సందర్భం, నేపథ్యానికి తగ్గ భావోద్రేకాలను (ఎమోషన్స్) చూపడానికేనని బోయపాటి స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ఐజీ చీూచీఙ్ యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి విద్యార్థులను అలరిస్తున్నాయి.



## బస్తీ ఎన్నికల్లో నాకు గెలిపియండి

జూబ్లీహిల్స్ 27 ఫిబ్రవరి (వాయిస్ టుడే ): రహేమత్ నగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లోా1 తేది మార్చ్ బస్తీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు...డి శాంత కుమార్ .. నా గుర్తు సింహం ..నాకు ఓటు వేయాలని ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వారు చేసిన అభివృద్ధి పనులు గురించి ప్రజలకు తెలిపారు... వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజ్..పనులు మంచినీటి పైప్లైన్. మరియు రోడ్లు స్ట్రీట్ లైట్ ఎన్నో అభివృద్ధి పనులు త్వరలో కమిటీ హాల్ కూడా పనులు మొదలు కాబోతున్నాది తెలిప్యారు .. అభివృద్ధి మళ్లీ జరగాలంటే సింహం గుర్తుకు ఓటు వేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు. సి నాగేంద్రం ఏ నారాయణ జిరాము బాలరాజు. బాలస్వామి ఎం శ్రీను. దేవదానం పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 27 ఫిబ్రవరి( వాయిస్ టుడే ): వెంకటగిరి ప్రాంతంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి, రమజాన్ మాసపు ఆధ్యాత్మికతను పంచుకున్నారు..రంజాన్ పవిత్ర మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు..బిఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూసుఫ్ గూడా..మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్.. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్ చెరు ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వృద్ధురాలు మరణించగా, ఆమెకు ఎవరూ లేని పరిస్థితిలో మానవత్వంతో ముందుకొచ్చింది వీణ= ఫౌండేషన్. సమాజం పక్కన పెట్టిన ఆ నిరాధార వృద్ధురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి తమ సేవాభావాన్ని చాటుకుంది. మరణం ముందు మనిషికి ఎంత బాధ ఉన్నా, చివరి ప్రయాణం గౌరవంగా జరగాలి అన్న భావంతో ఫౌండేషన్ సభ్యులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా వీణ= ఫౌండేషన్ సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది. ఎవరూ లేని వారి కోసం నిలబడటం, వారి చివరి క్షణాల్లో అండగా ఉండటం నిజమైన మానవత్వం. మన చుట్టూ ఇలాంటి నిరాధారులు కనిపిస్తే వారికి సహాయం చేయడం మన సామాజిక బాధ్యత.

## సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రెడ్డి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ ప్రతి ప్రదర్శన విభాగాన్ని సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. వారి ప్రతిభను అభినందిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్,సాయి తేజ, రమణ, ధనరాజ్ గౌడ్, రాజు, షకీల్, మహేష్ గారు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఎంపిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం 'ఏరోస్పేస్ పరిశ్రమ -- పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ (జాూణ) నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు.

వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం,



భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశంలోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు.

తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.

# మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఘన సన్మానం




సూర్యాపేట, శుక్రవారం: (వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు ప్రజాప్రతినిధులకు మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు గాలి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్నూరు కాపు సమాజం రాజకీయంగా మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో విజేతలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

కోదాడ మున్సిపాలిటీ పరిధిలో గెలుపొందిన వారు:
పారా సత్యవతి, తోట జ్యోతి, రామ్ శెట్టి ఉదయశ్రీ, యలమంద నరసయ్య

హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో గెలుపొందిన వారు:
పోతుల భద్రమ్మ, పోలా ఉదయభాను

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో గెలుపొందిన వారు::
చంచల మణిలత, పిల్లల భవాని రమేష్ నాయుడు, గాలి సాయికిరణ్, దంతాల సాయి ప్రియ సందీప్, పాలగాని మాధవి కృష్ణ

తిరుమలగిరి మున్సిపాలిటీ గెలుపొందిన వారు::
బత్తుల శ్రీనివాస్, బత్తుల శకుంతల

గ్రామ సర్పంచ్‌లుగా గెలుపొందిన వారు:
అల్వాపురం గ్రామం -- పోతరాజు సత్యనారాయణ
మట్టపల్లి గ్రామం -- రామ్ శెట్టి అప్పారావు విజయశాంతి
తాడ్వాయి గ్రామం -- బుచ్చి పాపయ్య
బండ్లపల్లి గ్రామం -- బర్ల వెంకన్న

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి రాజా, సంఘాని రజనీకాంత్, మిరియాల కృష్ణమూర్తి, నల్లగుంట్ల అయోధ్య, మట్టపల్లి రాధాకృష్ణ, ఉప్పు శ్రీనివాసరావు, దేగల కృష్ణ, గాలి వెంకటేశ్వర్లు, దశరథ రామారావు, మధుశాం, మురళి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఈ సన్మానం నిర్వహించడం సమాజ ఐక్యతకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.




## బౌద్ధ శిల్ప సంపదను, సంస్కృతిని కాపాడాలి

### ప్రముఖ రచయిత పున్నా కృష్ణమూర్తి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి, 27: వాయిస్ టుడే: నాగార్జునసాగర్ కి ఇరువైపులా ఉన్న బౌద్ధ శిల్ప సంపదను, ఆచార్య నాగార్జున కాలమనాటి శిల్ప సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని ప్రముఖ రచయిత పున్న కృష్ణమూర్తి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో శుక్రవారం నాడు ధరణికోట నాగార్జునకొండ శిల్పకళ పై పరిశోదాత్మక పుస్తకం “అమరావతి ఆర్ట్ “ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమరావతి ఆర్ట్స్ (ధరణికోట), నాగార్జున కొండల చారిత్రక ప్రాముఖ్యతని కొనసాగించాలని కోరారు. ఆచార్య నాగార్జున కి సంబంధించిన శిల్పాలు లండన్ లోని మ్యూజియంలో అమరావతి ఆర్ట్ గ్యాలరీ పేరున వేలాది మందిని ఆకట్టుకుంటున్నాయని, ఇటువంటి శిల్ప సంపదకు నాగార్జునసాగర్ లో గుర్తింపు లేకపోవడం బాధాకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాలలో అమరావతి, నాగార్జునకొండ చరిత్రతో సంబంధం ఉన్న సంస్థలు, వ్యక్తులు,రాజకీయపక్షాలు, రచయితలు, కవులు ఈ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మట్టి మనిషి వేలేపల్లి పాండురంగారావు, గ్రంథాలయ ఉద్యమనాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింహా మాట్లాడుతూ దాసి సుదర్శన్ కళా నిలయంలో కళలు, సాహిత్యము,శిల్పకళలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ 1వ తేదీన దాసి సుదర్శన్ రెండవ స్మారక వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు.అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక కళానిలయం చైర్మన్ మోహన్ రాజు, సమత ప్రసాద్, కిరణ్మయి,విష్ణుమూర్తి, బాల ఈశ్వర్, స్వతంత్ర, గురువయ్య, సర్వారెడ్డి, టూరిజం గైడ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## రైతులకు రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని అన్నారు.మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదన్నారు.మొదట డిసెంబర్ ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని విమర్శించారు.రైతు బంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయరని పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం లేదనే ఆరోపించారు.రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని రైతులు తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రైతులను కూడగట్టి పోరాటాన్ని చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.

## బుద్ధవనం సందర్శించిన నందికొండ చైర్ పర్సన్, కౌన్సిలర్లు



నాగార్జునసాగర్, ఫిబ్రవరి, 27: (వాయిస్ టుడే): నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆహ్వానం మేరకు శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్ అధ్యక్షతన కౌన్సిలర్లు సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనములో బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహాస్తూ పం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ కర్ణాటకలోని కలబురిగి బుద్ధ విహార నుండి ప్రారంభమైన బౌద్ధ దమ్మ పాదయాత్ర మార్చి ఒకటవ తేదీన బుద్ధవనం చేరుకుంటుందని, ఈ బృందానికి ఘనంగా స్వాగతం పలకాలన్నారు.రెండవ తేదీన బుద్ధ వనములో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సహకారం అందించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని కోరారు. బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధిపరిచే ప్రక్రియలో నందికొండ మున్సిపాలిటీ పాలకవర్గం సహకారం అందించాలని కోరారు. అనంతరం వీరు మహాస్థూపం ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు నందికొండ పురపాలక వర్గ చైర్ పర్సన్, కౌన్సిలర్లను బుద్ధవనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం సందర్శించిన వారిలో నందికొండ కౌన్సిలర్లు పగడాల నాగరాజు, నటువ నరేందర్, సాగర్ బాబురావు, చందూలాల్, మైలపల్లి జానకి, నకరాకంటి రమణ సైదులు, నాగమల్లేశ్వరి రాజగోపాల్, గౌతమి రఘువీర్(బిన్నీ), వినీషా రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఉంగరాల శ్రీను, జంగయ్య, బ్రహ్మారెడ్డి, జనార్ధన్, కాశీం,ముజీబ్, బౌద్ధ అభిమానులు నరసింహారావు పాల్గొన్నారు.



## కవితక్క కేస్ కొట్టివేయడంతో మెటుపల్లిలో సంబరాలు

మెటుపల్లి వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.ఫిబ్రవరి 27: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో కవితక్కకి పాలభిషేకం చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ మాట్లాడుతూ....ఢిల్లీలో కవితక్క పై కేస్ కొట్టివేయడంతో మేము మెట్పల్లిలో పాత బస్టాండ్లో సంబరాలు చేసుకున్నాం. మా కవితక్క ఆణిముత్యం ఒక ఆడబిడ్డ లాగా దేవుని దయతో కేసు కొట్టేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. రాజకీయ ఎన్ని కుట్రలు చేసినా దేవుడు అనేవాడు ఉన్నాడు కాబట్టి మా ఆడబిడ్డ కడిగిన ఆణిముత్యంలా ఒక ఆడపడుచుగా బయటకు వచ్చింది. ఈ కార్యక్రమంలో కవితక్క అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు.



## మున్నూరుకాపు సత్రానికి విరాళం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: బాసరలో కొనుగోలు చేసిన శ్రీ జ్ఞాన సరస్వతి అఖిల భారత మున్నూరుకాపు నిత్య అన్నదాన సత్రం చారిటేబుల్ ట్రస్ట్ ” మున్నూరుకాపు సత్రం కొరకు కొనుగోలు చేసిన స్థలానికి ఈరోజు లోకేశ్వరం మండలం లోని పుస్పూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం తరపున 20,111 /-ఇరవై వేయిల ఒకవంద పదకొండు రూపాయలు విరాళం గా ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ కి అందించినారు. రోళ్ళ రమేశ్ మాట్లాడుతూ విరాళాలు అందించిన వారిపై సరస్వతి మాతా కృపా కటాక్షములు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో లోకేశ్వరం మండలం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మంద లింగన్న పుస్పూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తూర్పు పవన్ కళ్యాణ్ గారు, ఉపాధ్యక్షులు కన్న మహిపాల్ గారితో పాటు కుల పెద్దలు, యువకులు ఉన్నారు.



## కవితక్కకు ఢిల్లీ లిక్కర్స్ క్యాంప్ కేసులో క్లీన్ రావడం సంతోషంగా ఉంది: రాకేష్ గైక్వాడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 27(వాయిస్ టుడే): ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్ చీట్ రావడం సంతోషంగా ఉందని హరి బోలీ డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ అన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకం పెట్టుకున్న నమ్మకమే గెలిపించిందని, కడిగిన ముత్యంలా బయటికి వస్తానని కవితక్క చెప్పిన విధంగానే క్లీన్ చీట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రాజకీయ కక్ష సాధింపులతో కేసులు పెట్టారని గతంలో పదేపదే కవితక్క తెలిపిన ఎంతోమంది విమర్శలు చేసిన పట్టించుకోలేదని, ఐదున్నర నెలలు జైల్లో పెట్టిన కుటుంబానికి దూరం చేసిన, తెలంగాణ ప్రజలకై పట్టు విడవకుండా ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా గొంతుకై ప్రశ్నిస్తున్న కవితక్కకు తెలంగాణ జనం నీరాజనం పడుతున్నారని, కవితక్కను విమర్శించిన నోర్లు ఇప్పుడు మూతపడతాయని ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ అన్నారు. కవితకు క్లీన్ చిట్ రావడంతో తెలంగాణ జాగృతి ఆఫీస్ వద్ద బాణా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి, రంగులు చల్లుకొని కవితక్క జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, నవీన్ కుమార్, హర్ష, ఓంకార్, శ్రీకర్ రాజు, బబ్లు, నితిన్, భాను, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో డీసీసీ అధ్యక్షుల సమావేశంలో చరఖాను తిప్పి నూలు వడికిన బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- వికారాబాద్‌లో డీసీసీ అధ్యక్షుల సమావేశంలో చరఖాను తిప్పి నూలు వడికిన బీర్ల అయిలయ్య స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమంలో భాగంగా దేశీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నూలు రాట్నం చరఖాను వడికిన స్ఫూర్తిని నేటి తరానికి చేరవేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వికారాబాద్ లో కొనసాగుతున్న ఉభయ తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల సమావేశం ఏడవ రోజుకు చేరుకుంది. శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో భాగంగా సహచర డీసీసీ అధ్యక్షులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చరఖాను తిప్పి పత్తి నుండి దారం తయారు చేస్తూ స్వదేశీ భావాన్ని ప్రతిబింబించారు. అదేవిధంగా స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను చీపురు పట్టి ఊడ్చి శుభ్రం చేశారు. “మన పనులు మనమే చేసుకోవాలి” అనే సందేశంతో భోజనం అనంతరం తిన్న ప్లేట్లను స్వయంగా కడిగి ఆదర్శంగా నిలిచారు.నేతన్నలపై తనకున్న అభిమానాన్ని ఈ చర్యల ద్వారా బీర్ల అయిలయ్య చాటుకున్నారు. నియోజకవర్గంలోని నేతన్నల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతంలో ప్రజలు కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## యాదాద్రి జిల్లా నూతన కలెక్టర్ అనురాగ్ జయంతిని మార్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ చామల



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కు నూతనంగా విచ్చేసిన కలెక్టర్ 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చామల కలెక్టర్ తో జిల్లా కు సంబందించిన ప్రధాన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ స్థితిగాతులను కలెక్టర్ కు వివరించారు. అదేవిదంగా ఎం ఎం టి ఎస్ రైలు ఘట్కేసర్ నుండి వంగపల్లి వరకు మొత్తం కొత్త లైన్ 412 కోట్ల తో పూర్తి బడ్జెట్ కేంద్రం బరిస్తూ పనులు మొదలుపెట్టడం జరిగిందని, దీని కొరకు పార్లమెంట్ లో తానే స్వయంగా కొట్లాడడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సమస్యలపై చర్చించారు. యాదాద్రి దేవస్థానం యొక్క విశిష్టతపై మాట్లాడుకున్నారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి,మున్సిపల్ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్,తంగెల్లపల్లి రవి కుమార్,బర్రె జహంగీర్, మహమ్మద్ అతహర్ పాల్గొన్నారు.

## సమాజంలో దర్జీల సేవలను గుర్తించే రోజు ‘టైలర్స్ డే’



ఖమ్మం , ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే ): ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ప్రపంచ టైలర్స్ డే ను జరుపుకుంటారని, ఈరోజున సమాజంలో దర్జీలు పోషిస్తున్న పాత్రను, వారి నైపుణ్యాన్ని, శ్రమను, వారు వస్త్రపరిశ్రమకు అందిస్తున్న సేవలను గుర్తించి గౌరవిస్తామని ఎస్ వి.సూర్యనారాయణ వివరించారు. ఆధునిక కుట్టుమిషన్ ను కనిపెట్టిన అమెరికన్ ఆవిష్కర్త ‘విలియం ఎలియాస్ హోవే’ జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఈరోజును టైలర్స్ డే గా జరుపుకుంటామని వివరిస్తూ అతను ఒక కాటన్ మిల్ లో పనిచేసేవారని, తన భార్య చేతితో బట్టలుకుడుతూ పడే కష్టాన్ని చూసి పనిని సులభతరం చేయడానికి 1845లో లాక్ స్టిచ్ అనే కుట్టుయంత్రాన్ని కనిపెట్టి వస్త్ర పరిశ్రమలో ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. టైలర్ అనే పదం ఫ్రెంచ్ భాషలోని ‘టైల్లర్’ ( కత్తిరించటం ) అనే పదం నుండి ఉద్భవించిందని తెలుపుతూ ప్రసిద్ధ అమెరికన్ రచయిత మార్క్ ట్వైన్ “మనిషిని బట్టి బట్టలకు కాదు.. బట్టలను బట్టి మనిషికి గౌరవం పెరుగుతుంది” అన్న మాటలను నిజంచేస్తూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది టైలర్లు ఆధునిక సమాజానికి అందిస్తున్న సేవలను అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం 28 ఫిబ్రవరి 2026



## వార్డు సభ్యుల శిక్షణ పూర్తి విధుల్లో నిబద్ధత అవసరం : ఎంపీడీవో వంశీధర్

మాడ్గులపల్లి ఫిబ్రవరి 27(వాయిస్ టుడే ): గ్రామ వికాసంలో వార్డు సభ్యులదే కీలక పాత్ర ముగిసిన బాధ్యత సభ్యుల రెండో విడత శిక్షణ.జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మాడుగుల పల్లి మండలం పరిధిలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఎమ్మార్పీ కార్యాలయంలో రెండో బ్యాచ్ శుక్రవారం తో విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 23 న ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులు ఐదు రోజులు పాటు ఉత్సాహంగా కొనసాగాయి ఈ సందర్భంగా మాడుగుల పల్లి ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ వార్డు సభ్యుల తమ విధులను బాధ్యతలను తెలుసుకోవడం ద్వారానే గ్రామాలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నాడు శిక్షణలో భాగంగా సభ్యులకు పంచాయతీ చట్టం నిధులను వినియోగం గ్రామసభల మరియు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించినట్లు తెలిపారు అనంతరం శిక్షణ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ఎంపీడీవో వంశీధర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో వంశీధర్ కన్నెకల్ కార్యదర్శి జి.నాగమణి వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వ్యవసాయ యాంత్రికరణ రైతులకు ప్రభుత్వం నుండి మంజూరు చేసిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: భైంసా పట్టణంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో సబ్మిషన్ మరియు అగ్రికల్చరల్ మెకానైజషన్ వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పనిముట్లను యాబై శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.పలు గ్రామలలో ఈ కార్యక్రమంలో మిర్జాపూర్ గ్రామానికి చెందిన పంచగూడి రాణి, గజ్జి గారి గంగామణి, వాలేగాం గ్రామానికి చెందిన జ్యోతి, వానల్పాడ్ గ్రామానికి చెందిన శకుంతల బాయి లకు రోటవేటర్లు అందజేయగా, కోతల్ గావ్ కు చెందిన సాయినాథ్ రావుకు పవర్ రీడర్ను అందించారు. అదేవిధంగా స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యగా భావిస్తున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యల నేపథ్యంలో స్ప్రే పంపులు, రోటవేటర్ల వంటి పరికరాలు రైతులకు సమయంతో పాటు ఖర్చు తగ్గింపులో సహాయపడే అవకాశముందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తరహా పథకాలు సక్రమంగా అమలు అయితే చిన్న, మధ్య తరహా రైతుల ఉత్పాదకత పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావచ్చున్నారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై శిక్షణ, సాంకేతిక సహాయం కూడా అందిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ చేర్మెన్ తుమ్మల దత్తు వ్యవసాయ శాఖ అధికారి వీణమేడం సిరం సుష్మ రెడ్డి దేగాం సర్పంచ్ వాలెగాం సర్పంచ్ కాంబ్లె అశోక్ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## బాసర మండల కేంద్రంలో శ్రీ బీరప్ప విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: బాసర మండల కేంద్రంలోని శ్రీ బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ మరియు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు లింగారావు రాజు గంగన్న పెద్ద రాజన్న వీరప్ప మరియు మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి పోతన రాజేందర్ వారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డుమెంబర్స్ ఫోరం మండల అధ్యక్షులుగా భుమేశ్వర్

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణ లో వార్డుమెంబర్స్ సమావేశంలో మండల వార్డ్ మెంబర్ ఫోరం మండల అధ్యక్షులుగా నిగ భుమేశ్వర్ ఉపాధ్యక్షుడిగా జక్కుల పృధ్విరాజ్, ప్రధాన కార్యదర్శిగా అయిలవేని నరేందర్ క్యాషియర్ గా తునికి రంజీత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# పదవ తరగతి విద్యార్థుల్లో ప్రేరణ నింపిన ఆనందిత ఫౌండేషన్

### భైంసాలో ఘనంగా ‘పరీక్షల సంసిద్ధత’ అవగాహన సదస్సు

### హాజరైన వెయ్యికి పైగా విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: పదవ తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని మండల విద్యాధికారి ఏ సుభాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసా పట్టణంలోని సూరలోక గార్డెన్ ప్రాంగణంలో ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ మరియు మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి (ఎస్ఎస్సి ) విద్యార్థుల కోసం “పరీక్షల సంసిద్ధత -- ప్రేరణ తరగతులు” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ.విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైన దశ అని, ప్రణాళికాబద్ధమైన చదువుతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. నిరంతర సాధన, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తూ భైంసా మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.



**ఒత్తిడిని జయించాలి**

**– డాక్టర్ సురేష్ అల్లాడి సైకోయట్రిస్ట్**

ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ అల్లాడి విద్యార్థులకు పరీక్షల సమయంలో కలిగే ఒత్తిడి, ఆందోళనలను ఎలా అధిగమించాలో వివరించారు. పరీక్ష అంటే భయం కాదు, అది మీ ప్రతిభను చాటుకునే అవకాశం” అని పేర్కొంటూ. సరైన నిద్ర, సమతుల్య ఆహారం, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు.

**సంకల్ప బలమే విజయం జెసి వాడేకర్ లక్ష్మణ్**

ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ప్రెసిడెంట్,మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉద్బోధించారు.

కార్యక్రమంలో సబ్జెక్ట్ నిపుణులు కె. రమేష్ మోటివేషన్ స్పీకర్,గంగుల చిన్నన్న (తెలుగు), వర్మ (గణితం), ఎన్ కనకరాజు తదితరులు పరీక్షల రాత విధానం, టైమ్ మేనేజ్మెంట్ మరియు రివిజన్ పద్ధతులపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సైకాలజిస్ట్ అనిల్ దూగ్గే, స్పీకర్లు రాజేష్, గంధం సాయినాథ్ తమ ప్రసంగాలతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన ఆనందిత ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.



## కష్టపడి కాదు... ఇష్టపడి చదివితేనే విజయం సొంతం!

**– మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి–27 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి అప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే వారికే ఉద్యోగాలు త్వరగా వస్తాయని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని మంచి విద్యావంతులు కావాలన్నారు. అలాగే గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు అయ్యారని, ఈసారి కూడా ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టం తోటి చదివి ఉత్తీర్ణులు కావాలని కోరారు. అలాగే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇప్పుడు ఉన్న కొద్ది సమయంలో చదువు మీదనే దృష్టి సారించాలని వేరే వాటిపై ఆలోచన ఉండకుండా చూడాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడమే మేము అన్ని విధాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, పతాంజలి యోగ గురువు ఎల్ల మల్లేశం ఫౌండేషన్ సభ్యులు దేవసాని సన్నీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం వార్డు సభ్యులు పని చేయాలి

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా రెండవ బ్యాచ్ వార్డు మెంబర్ శిక్షణ శిబిరానికి పద్దె ఎనిమిది గ్రామాల వార్డ్ మెంబర్స్ హాజరయ్యారు. ఐదు రోజులుగా జరుగుతున్న కార్యక్రమం ముగిసింది ఇట్టి సందర్భంగా ఎం పి ఓ సుష్మా మాట్లాడుతు వార్డు సభ్యులు గ్రామ అభివృధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. శిక్షకులు దేవదాస్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో వారి భాధ్యత అని త్రాగునీరు, పరిశుధ్యం, మరియు వీధి దీపాల నిర్వహణలో వార్డు సభ్యుల పాత్రను వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో శిక్షకులు కృష్ణ చైతన్య, తిరుపతి, నరేష్ పాల్గొన్నారు.

## వార్డు ప్రజల ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాం!

**– మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి–27 వాయిస్ టుడే: వార్డు ప్రజల రుణం తీర్చలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించిన సందర్భంగా వార్డు లోని మహిళ లందరినీ స్థానిక వార్డు మాజీ జెడ్పిటిసి ఆయిల రమేష్, నాయకులు పేగడ పరశుషరాము లు తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు తనయుడిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు అందరి ఆమోదంతో ఎన్నికయ్యానని ప్రజల రుణం తీర్చుకోలేనిదని మున్సిపల్ తో పాటు వార్డులో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వార్డు తోపాటు మున్సిపల్ లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళల తోపాటు పలువురు పాల్గొన్నారు.



## సీఎం కప్ పోటీల్లో నిర్మల్ జిల్లా పేరును గొప్పగా నిలిపారు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: రాష్ట్రస్థాయి సీఎంక పోటీలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి జిల్లా పేరును నిలబెట్టారని కలెక్టర్ అభిలాష అభినవ్ సంతోషం వ్యక్తం చేశారు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినం సీఎం క పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినంద న కార్యక్రమం ఏర్పాటు చేశారు విద్యార్థులను సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎంఈఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ద

## బ్యాంకుల సేవలు సమర్థవంతంగా అందించాలి : ఆదనపు కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే)ఫిబ్రవరి 27: నిర్మల్ జిల్లాలోని ఎప్పటికప్పుడు అన్ని బ్యాంకుల ద్వారా 8409.62 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయబడ్డాయని 64.56 లక్ష్యాన్ని సాధించినట్లు అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు వివరించారు బ్యాంకులో ప్రజల ఉన్నతికి మరింత సేవలను అందించాలని చెప్పారు అర్హుడైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ాణవీ రాంగోపాల్ ఆర్బిఐ రాములు నాబార్డ్ డీడీఎం వీరభద్రుడు బ్యాంకర్ పాల్గొన్నారు.

## నిర్మల్ గొల్లపేట్‌లో నూతన శ్రీ చిలుకల చిన్నమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

**ఆలయ నిర్మాణ విగ్రహ దాత బిట్ల మనీష్ చిన్నమయ్య దంపతులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: నిర్మల్ జిల్లా కేంద్రంలోని 10 వ వార్డు గొల్లపేట్ ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజు ఉదయము 11 గంటలకు శ్రీ చిలుకల చిన్నమ్మ నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ముందుగా శ్రీ చిలుకల చిన్నమ్మ అమ్మవారికి పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ విగ్రహ దాత బిట్ల మనీశ చిన్నమయ్య దంపతులు కుటుంబ సభ్యులు, వార్డు కౌన్సిలర్ మహిపాల వినీశలక్ష్మి, మైపాల నారాయణ, పెద్దమనుషులు సింగరి సత్యనారాయణ, దేవి శ్రీనివాస్, పనగంటి రాము, సంద రాజేశ్వర్, సిద్ధ సాగర్, కార్యవర్గ సభ్యులు కుంటొల్ల వెంకటస్వామి, సింగరి రాజేశ్వర్ , సిద్ధ రాజేశ్వర్ , సింగరి జగదీశ్వర్, సిద్ధ మోహన్, దేవి రాజు, తాళ్ల అనిల్, నిమ్మల పృథ్విరాజ్, సిద్ధ విజయ్, సింగరి అభిలాష్, బొమ్మేత ప్రవీణ్, దేవి రాజు, కుట్ల లక్ష్మణ్, బిట్ల సుధాకర్, పూర్ణచందర్ వాడ ప్రజలు స్త్రీలు పురుషులు యువకులు భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరము సహా పంక్తి భోజనాలు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బిట్ల మనీశ చిన్నమయ్య దంపతులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.








# బి.వి.ఆర్ ఐటి కళాశాలలో రెండవ రోజు
# మెకానికల్ బాజా సే ఇండియా డైనమిక్ పోటీలు



నర్సాపూర్ (వాయిస్ టుడే): నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ బాజా సే ఇండియా 2026 రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్ధత పోటీ పరీక్షలు నిర్వహించటం జరిగిందని బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ,ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలియపరిచారు. రెండోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్ స్లెడ్ పుల్ మానెటవేరాబిలిటీ సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. యం బాజా 2026 సహ-కన్వీనర్ లలితా పాత్ర మాట్లాడుతూ,విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్స్పెక్షన్లు కాస్ట్ వాలిడేషన్ సస్టైనబిలిటీ ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ ఫుల్ నెటవేరాబిలిటీ సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు.టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్‌ను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్షలో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమయానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి.భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్ యాక్సిలరేషన్ యుక్తి, సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు.ద్రోణాచార్య ఫ్యాకల్టీ అడ్వైజర్ల అవార్డు కోసం నిర్వహించిన గ్రూప్ చర్చల అనంతరం ఎంపికైన అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయని వివరించారు.ఈ సందర్భంగా బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి జతిన్ గార్గ్ మాట్లాడుతూ మెకానికల్ బాజా సే ఇండియా లో పాల్గొనే అన్ని జట్లకు కొత్త హోండా జిఎక్స్430 ఇంజిన్‌ను పరిచయం చేయడం ఆనందంగా ఉందని.హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ విద్యార్థులకు సబ్సిడీ ధరలో ఈ ఇంజిన్‌ను అందిస్తోందని425 సీసీ సామర్థ్యంతో కూడిన జి ఎక్స్430ఇంజిన్ 3600 ఆర్పియం వద్ద12.87 హెచ్ పి శక్తిని, 2500 ఆర్ పి ఎం వద్ద 27.7 ఎన్.ఎం గరిష్ఠ టార్క్‌ను అందిస్తుంది.ఇది ఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుత పనితీరు దీర్ఘకాలిక నమ్మకాన్ని కల్పిస్తుంది.విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ పరిష్కారాలుగా మార్చగలరని మేము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే,డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్,బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్.ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా.సురేష్ కుమార్.కాంతారావు.డాక్టర్ మల్లికార్జున్.బాజా సే ఇండియా నిర్వాహకులు.వివిధ రాష్ట్రాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు

### సేంద్రియ వ్యవసాయంపై సలహాలు సూచనలు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో రైతు వేదికలో ఈ రోజు(27-02-2026) మహ్మదాపూర్ రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న పంటలలో చేయవలసిన యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.వీ.కె శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు న్యాచురల్ ఫార్మింగ్ లో భాగంగా జీవామృతం తయారీ విధానం, వాడే విధానం మరియు ఘన జీవామృతం తయారీ విధానం, వాడే విధానం పై రైతులకు వివరించడం జరిగింది.

హుస్నాబాద్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా రైతులు పంట దిగుబడిలో మార్పు లేకుండానే ఆరోగ్యవంతమైన పంట దిగుబడులను పొందవచ్చని తెలిపారు. ADA హుస్నాబాద్ వీణారెడ్డి మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యం కాపాడుకోవడానికి తప్పని సరిగ్గా సేంద్రియ వ్యవసాయం చేయాలని తెలిపారు, ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటం వల్ల సేంద్రియ కార్బనశీ తగ్గి నేల నిస్సారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ జిల్లెల తిరుమల - తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కత్తుల సమ్మరాజు, రాములపల్లి ఉప సర్పంచ్ భాషాబతిని మధుసూదన్, మండల వ్యవసాయ అధికారి పూజ, ఆత్మ దీవీ శ్రీనివాస్, ఏ.ఇ.ఓ స్వామి, ఆత్మ ౼ాఘవీ మౌనిక, రైతులు పాల్గొన్నారు.



## చిన్నారి మౌనికకు న్యాయం చేయాలి

### నేరస్తులకు కఠిన శిక్ష విధించాలి..

### హుస్నాబాద్ రజక సంఘం బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ...

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఈరోజు చిన్నారి మౌనిక పై జరిగిన దారుణ దాడిని ఖండిస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు దానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య డిమాండ్ చేశారు బాధిత చిన్నారికి పూర్తి న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు అని ఆయన స్పష్టం చేశారు ఈ ర్యాలీలో సిద్దిపేట జిల్లా రజక సంఘం నాయకులు హుస్నాబాద్ మండల రజక సంఘం నాయకులు పున్న సారయ్య బీసీ సంఘాల నాయకులు మేకల వీరన్న యాదవ్ పిడిశెట్టి రాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు హుస్నాబాద్ రజక సంఘం యూత్ అధ్యక్షుడు ఉన్నా రవీందర్ ప్రధాన కార్యదర్శి పున్న రమేష్ ఉపాధ్యక్షులు బసవరాజు కోశాధికారి ఉన్నా రమేష్ ప్రచార కార్యదర్శి ఉప్పరపల్లి రాజేష్ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో ఆగ్రహం వ్యక్తం చేశారు చిన్నారి మౌనికకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు.

## సింగరేణి ఉద్యోగులకు పిఎంఈ పరీక్షలను నిర్వహించాలి




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 27: డిజిఎంఎస్(డైరక్టరేట్ అఫ్ మైన్స్ సేఫ్టీ ) వారి సహకారముతో రెండవ జోనల్ వర్క్ షాప్ లో భాగముగా ఓహెచ్ఎస్ డాక్టర్లకు అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐఎల్ఓ) ప్రమాణాలను అనుసరించి కోల్ అనుబంధ సంస్థలలోని బొగ్గు గనులలో పని చేసే ఉద్యోగులకు కోల్ వర్కర్ నిమోకోనియోసిస్ నిర్ధారణ కోసం జరిపే చెస్ట్ రేడియోగ్రాఫ్ క్లాసిఫికేషన్ పై 2 రోజుల పాటు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ అధ్యక్షతన డిజిఎంఎస్ అడ్వైసర్ ఉ రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ వారిచే నిర్వహించిన వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సంధర్భముగా డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రెండు రోజులపాటు రెండవ జోనల్ వర్క్ షాప్ కార్యక్రమం లో చర్చించిన అంశాలను అనుసరించి అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐ ఎల్ ఓ) ప్రమాణాలను లోబడి మైనింగ్ ఇండస్ట్రీలలో పనిచేసే ఉద్యోగుల ఆరోగ్య భద్రత కొరకు సమయానుకులముగా ఉద్యోగులందరికి పిఎంఈ ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అదే విధముగా ఉద్యోగులందరికి గనులలోని పని ప్రదేశాలలో తీసుకొనవలసిన ఆరోగ్య రక్షణ కొరకు తీసుకొనవలసిన చర్యల గురించి వివరించాలని తద్వారా ఉద్యోగులు రోగాలబారిన పడకుండా ఉంటారని, సహజ మరణాల సంఖ్యను కూడా తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి, రెండు రోజులపాటు రెండవ జోనల్ వర్క్ షాప్ లో పరిశ్రమలలో వృత్తి ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం కొరకు డాక్టర్లకు విలువైన సూచనలు చేసిన డిజిఎంఎస్ అడ్వైసర్ ఉ రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు డిజిఎంఎస్ అడ్వైసర్ ఉ రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ తో పాటు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(సేఫ్టీ) కే.సాయిబాబు, జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, ఏసిఎంఓ ఎం.ఉష, ఓహెచ్ఎస్ డా. పి. రమేష్ బాబు, సింగరేణి వ్యాప్తముగా గల సింగరేణి ఏరియా ఆసుపత్రుల డిస్పెంసరిల హెచ్ఓడి డాక్టర్లు, వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ , ఈఎస్ఐసి ఇతర సంస్థల నుండి వచ్చిన వైద్యులతో కలిపి మొత్తం 50 మంది డాక్టర్లు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.




## కర్చల్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం

ఝరాసంగం(వాయిస్ టుడే): రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్.ఓ (౼ా) వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇంపాక్ట్ స్వచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, దాతల ఆర్థిక సహకారంతో సుమారు రూ. 2.50 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్‌ను నిర్మించారు. గంటకు 100 లీటర్ల (౼ా౦) నీటిని శుద్ధి చేసే సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ప్రారంభోత్సవానికి గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు.దాతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం. రమేష్ , పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్. మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధమైన తాగునీరు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ ఆర్.ఓ ప్లాంట్ ద్వారా విద్యార్థులు. పాఠశాల సిబ్బందికి తక్కువ ధరలోనే స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ప్లాంట్ నిర్వహణ సక్రమంగా జరిగేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, దీని ద్వారా నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.





## మతాలు వేరు... మనసు ఒకటే!

### - మూడవ వార్డ్ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి-27 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న మూడో వార్డ్ బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలుపు అంటే పదవిలో కూర్చోవడం కాదు అందరి హృదయాల్లో చోటు సంపాదించుకోవడం అని అన్నారు. మతసామరస్యానికి సంకేతం రంజాన్ పండుగ అని అన్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక శుద్ధికి, సహనానికి సేవ భావానికి ప్రతిక అని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు కౌన్సిలర్ కందునూరి సమత కుమారులకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా కేంద్రంలో జిఎస్ రెడ్డి మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 27 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గాం చౌరస్తా కోర్టు రోడ్డులో జి ఎస్ రెడ్డి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ శుక్రవారం రోజు మెడికల్ దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షులు అరవింద్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, కోశాధికారి బద్రి శ్రీనివాస్ లు ప్రారంభించారు. నిర్మల్ జిల్లా కేంద్రవాసులకు అత్యుత్తమ సేవలందించడానికి, పేద ప్రజల కొరకు, బడుగు బలహీన వర్గాల కొరకు సేవలందించడానికి జి ఎస్ రెడ్డి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభించడం జరిగిందని మెడికల్ యజమాని గడ్డం శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఈ సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.. ప్రియాంక, డాక్టర్ నాగరాజు, కుంటోల్ల వెంకటస్వామి, ఈ, పురుషోత్తం. కే వసంత్, కే కాంతయ్య, బొబ్బిలి ప్రసాద్, ఎస్ జగదీశ్వర్ , కమలాకర్ కదంబ భూషణం, తదితరులు పాల్గొన్నారు.



## మంజులాపూర్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ఏ ఎస్ పి సాయి కిరణ్ ఐపీఎస్

### 56 వాహనాలు సీజ్ చలాన్లు కట్టించి ప్రజలతో అవగాహన

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: నిర్మల్ జిల్లా మండలంలోని మంజులాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్మల్ జిల్లా ఎస్పీ డా॥ జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్మల్ ఏ ఎస్ పి సాయికిరణ్ ఐపీఎస్ మరియు సర్కిల్ ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇట్టి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా 56 బైకులు సీజ్ చేసి చలాన్ ను చెక్ చేసి దేవుళ్ళు ఉన్న వారితో కట్టించడం జరిగింది. అనంతరం ప్రజలతో సైబర్ నేరాల గురించి, దొంగతనలా గురించి,రోడ్డు భద్రత గురించి గ్రామ ప్రజలకు ౼ా౼ా సాయికిరణ్ వివరించి అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం లో రూరల్ ఎస్ ఐ లింబాద్రి, సారంగాపూర్ ఎస్ ఐ శ్రీకాంత్, దిలావర్పూర్ ఎస్ ఐ రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మానవ జీవన వికాసానికి పరిశోధనలే సోపానాలు

హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 28 : హుస్నాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో ముందస్తుగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా టి. జి స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి. శ్రీకాంత్ మాట్లాడుతూ పరిశోధనలే అత్యున్నత జీవన విధానానికి సోఫానాలుగా మారుతాయని కావున విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే ఇంతటి ప్రగతి మనం సాధించగలిగమని విద్యార్థులు గొప్ప పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తల యొక్క జీవిత చరిత్రలు తెలుసుకోవాలని, నేడు సమాజంలో కలవర పెడుతున్న అనేక రుగ్మతల పట్ల దృష్టి సారించి వాటిని నిర్మూలించే దిశగా పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మన్నన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం

### జిల్లాలోని చెరువులను పరిరక్షించాలి: కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే)ఫిబ్రవరి 27: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచించారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కట్టేస్మగ్లర్ల అరాచకాలు కుమ్ముక్కైనా అటవీ శాఖ అధికారులు

**ఎఫ్ ఎస్ ఓ రవీందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐఎం డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 27: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామం వద్ద రోడ్డుకు పాత తర్లపాడు గ్రామానికి వెళ్లే రోడ్డుకు అనుకొని ఉన్న చెరువుకు పక్కనే ఒక పెద్ద టేకు చెట్టుని కట్టే స్మగ్లర్లు మిషన్తో కోసి తీసుకెళ్లారు. పాత తర్లపాడు గ్రామంలోని కొంకుడాలకుంట వద్ద మరియు బత్తుల సింగరి ఆల్వా వద్ద దాదాపు 20 నుండి 30 చెట్లను ఇదే పద్ధతిలో మిషన్తో కోసి స్మగ్లర్లు ఎత్తుకెళ్లారు .ఎఫ్ఎస్ఓ రవీందర్ కుమ్ముక్కై అడవిని అమ్ముకుంటున్నాడు. తర్లపాడు లోని బోసు భూమన్న అనే రైతు గత 40 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి పోడు భూమిని గుంజుకొని అనేకసార్లు కేసులు పెట్టి ఆ పొలాన్ని సాగు చేయనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ సీసీ కెమెరాలు పెడుతూ రైతుపై పీడీ యాక్ట్ పెట్టి ఆరు నెలలు జైలుకు పంపుతామని చెబుతున్నటువంటి ఈ అధికారి అటవీ స్మగ్లర్లతో కుమ్ముక్కై చేస్తున్న దందాను ప్రజలకు తెలియజేస్తున్నాం. ఫారెస్ట్ అధికారులు అదనపు ఆదాయం కోసం గ్రామాల్లో కట్టే స్మగ్లర్లను పెంచి పోషిస్తూ డబ్బులు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకొని పోడు రైతుల పట్ల కక్షగట్టి సాగులో ఉన్నటువంటి భూములను గుంజుకోవడం జరుగుతుంది .వెంటనే ఈ ఫారెస్ట్ అధికారిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులు ఈ అడవిని సందర్శించాలని కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలు గమనించాలని ఇలాంటి అధికారుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా వ్యవసాయ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ తిరుపతి సిపిఐఎం మండల కార్యదర్శి నాగేల్లి నరసయ్య కోరారు.ం



## వైభవంగా ప్రారంభమైన పాదయాత్ర

**- ఊరూరా స్వాగతం పలికిన మహిళా భక్తులు**

**- ఆకట్టుకున్న కోలాటాలు, భజన సంకీర్తనలు**

ఝరాసంగం. ఫిబ్రవరి 27(వాయిస్ టుడే): లోక కళ్యాణం కోసం కారణజన్ములైన సత్పురుషులు, జగద్గురువులు, మహాయోగి, దత్తగిరి ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమర తిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర పల్లకి (రథయాత్ర) వైభవంగా ప్రారంభమైంది. వారి జన్మస్థలమైన బెల్లాపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురువారం రాత్రి 9:45 గంటలకు గణపతి పూజ, దత్తాత్రేయ స్వామి వారి పాదపూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి మరియు భజన సంకీర్తన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6:23 గంటలకు బెల్లాపూర్ ఆశ్రమం నుండి రథయాత్ర పల్లకి సేవ బయలుదేరి మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నారాయణఖేడ్ పట్టణానికి చేరుకుంది. దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధి పురుషులు శ్రీశ్రీశ్రీ 1008 సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ వారి బృందానికి గ్రామాల్లో భక్తులు, మహిళలు, చిన్నారులు నిండు కలశాలతో ఘనంగా స్వాగతం పలికారు. బెల్లాపూర్ గ్రామంలో మహిళలు నిర్వహించిన సంగీత కోలాటాలు, భజన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూజ్య శ్రీ నందినీ శ్రీగిరి మాత, దేవగిరి మహారాజ్, విశ్వానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుతోంది. సంగారెడ్డి, పి. విఠల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, నాగిరెడ్డి, శామన్న, శివరాం తదితరులు భజన సంకీర్తనలు నిర్వహించారు.



## 'కుమ్మెర' దాడి నిందితులను వెంటనే శిక్షించాలని నందికొండలో నిరసన

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే) : నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజక సామాజిక వర్గానికి చెందిన వారిపై జరిగిన దాడిని ఖండిస్తూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎస్సి,ఎస్టి, బిసి సంఘాల నాయకులు స్థానిక హిల్ కాలనీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల వివక్షతో చోటుచేసుకున్న ఈ ఘటన తెలంగాణ సమాజానికి మచ్చ అని వారు దాడిని తీవ్రంగా ఖండించారు దేవాలయంలోకి రజకులను అనుమతించకుండా అడ్డుకోవడమే కాకుండా, వారిపై భౌతిక దాడులకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని నిరసనకారులు మండిపడ్డారు. కులమతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన సమాజంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని పేర్కొన్నారు.స్థానిక సర్పంచ్ పోలీసు యంత్రాంగం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని, బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘర్షణ నేపథ్యంలో ఒక పసికందు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని, ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా కమిటీ డిమాండ్



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే) : రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్షుడు జె. వెంకటప్పయ్య, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి వై.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆర్.అచ్యుతరావు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన 13 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గన్నవరంలోని ఎపీఎన్ జివో అసోసియేషన్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఫెడరేషన్ సమావేశం అధ్యక్షులు ఎస్.బాలస్వామి, కార్యదర్శి ఎం.సురేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటప్పయ్య, శ్రీనివాస్, అచ్యుతరావు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, మీడియా కమిషన్ ఏర్పాటు, పెన్షన్, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యపరీక్షలు, పిల్లలకు ఉచిత విద్య, రైల్వే ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలనీ, కమిటీల నియామకం, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, అవార్డులు, కార్మిక బీమా సదుపాయం కల్పించాలనే తదితర డిమాండ్లతో చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించుకునేందుకు ఎపిడబ్ల్యుజెఎఫ్ కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు సమస్య చాలాయేళ్లుగా అపరిష్కఅతంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రణాళికలో ప్రకటించడంతో అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. జర్నలిజం రక్షణ లేని పఅత్తిగా మారిపోయిందని, ఈనేపథ్యంలో భద్రత, పని పరిస్థితులు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటిపై అధ్యయనం చేసేందుకు మెరుగైన చర్యలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని దాదాపు 18 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఆయా ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని, మన రాష్ట్రంలో కూడా జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తాత్కాలిక భరోసా కింద ఆర్థిక సాయాన్ని రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యబీమా ద్వారా ఆరునెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని కోరారు. పిల్లలకు అన్ని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే ఉచిత విద్య అందించాల న్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోంశాఖ మంత్రి నేతత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కమిటీ తక్షణమే పునరుద్ధరించాలని, ఈ కమిటీల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ రూ.50కోట్లను కేటాయించాలని కోరారు. తొలుత సీనియర్ పాత్రికేయులు డి. ఉదయ కుమార్ సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో ఎపిడబ్యుజెఎఫ్ నాయకులు అజయ్, బాబు, పి.మహేష్ , ఏడుకొండలు, పవన్, మోహనరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి**

ఝరాసంగం ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): జహిరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారి నివాసంలో శుక్రవారం, జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు వీధికి చెందిన భాను ప్రసాద్ గారికి యాభై వేల రూపాయల (?50,000) ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్.రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారు స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి. మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల కోసం ఆపత్కాలంలో ఆపన్నహస్తంగా పనిచేస్తుందని, అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఈ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్య సేవలకు ప్రాధాన్యం ఇస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసి, మరిన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి మంజూరులో కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, ≈ డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి. లబ్ధిదారుడు భాను ప్రసాద్. కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో.జహిరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, దశరథ్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పోరాటయోధుడు బియ్యాల జనార్ధన్ రావు

**నీళ్లు,నిధులు,నియామకాలు తెలంగాణ ప్రజలకే దక్కాలని ఉద్యమం రూపకల్పన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ,వాయిస్ టుడే: ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడు,మహనీయుడు బియ్యాల జనార్ధన్ రావు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. దివంగత ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు 24వ వర్ధంతి కార్యక్రమం పురస్కరించుకొని తక్కళ్లపల్లి వినీల్ రావు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ కూడలి వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యాల జనార్ధన్ రావు సమాజం కోసం తన జీవితం ధారపోశారని అన్నారు. జనార్ధన్ రావు ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి చూపి వారి హక్కుల రక్షణ కోసం పోరాడాడని తెలిపారు. తెలంగాణ కోసం జయశంకర్ సార్తో పాటు సైద్ధాంతికంగా బియ్యాల జనార్ధన్ రావు సార్ కృషి చేశారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజలకే దక్కాలని ఉద్యమాన్ని రూపొందించారని వివరించారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సహించారని తెలిపారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఆధారాలతో తెలంగాణ సమాజానికి వివరించారని..తద్వారా ఉద్యమానికి మార్గ నిర్దేశం చేశారని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి బుచ్చిబాబు,పేరాల కిషన్ రావు, జగదీశ్, చక్రధర్, రాజేష్, కొమురయ్య, రాకేష్ యాదవ్,వీరు,కాకతీయ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ



**30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 27 : జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252 అలాగే సవరించిన జీఓ 103 పై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TUWJF) దాఖలు చేసిన పిటిషన్పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. పిటిషన్లో జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, ప్రభుత్వ సదుపాయాల వినియోగంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలకు సంబంధించి ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని కోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ మోహియుద్దీన్ స్పందిస్తూ, అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతించినప్పటికీ ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు పూర్తి న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఫెడరేషన్కు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కార్యదర్శి ఎం ఎ నయీం, కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, కమిటీ సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

ఎల్లారెడ్డి పేట; ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమం లో భాగంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యం లో అశ్విని హాస్పిటల్స్ సహకారం తో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవు తుందని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని,అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్పీ గారు అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి,డాక్టర్ అభినెయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# కూలీల ప్రాణాలకు లేదు భరోసా!

**అక్షరాలా 'ఉపాధి' కరువు..!**

**ఎండలో ఎండుతూ..
వానలో తడుస్తూనే శ్రమజీవుల వెతలు**

**ప్రథమ చికిత్స కిట్లు మాయం..
టెంట్లు ఊసే లేదు**

**ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యంపై కూలీల ఆగ్రహం**

**తేనెటీగల దాడి జరిగినా దిక్కులేని పరిస్థితి!**

కోనరావుపేట,ఫిబ్రవరి 27(వాయిస్ టుడే): పేదల కడుపు నింపాల్సిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారుతోంది. సంవత్సరానికి 100 రోజుల పని కల్పించడం సరే.. పని ప్రదేశంలో కూలీల ప్రాణానికి భరోసా ఏది? అని శ్రమజీవులు ప్రశ్నిస్తున్నారు. కోనరావుపేట మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలిస్తే అధికారుల పనితీరుపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి,వాయిస్ టుడే కథనం .



**- చట్టం ఏం చెబుతోంది? వాస్తవం ఏంటి?**

ఉపాధి హామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో కూలీలకు మూడు కీలక వసతులు ఉండాలి: స్వచ్ఛమైన తాగునీరు, ఎండ, వాన నుండి రక్షణను కల్పించే టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు. కానీ, మండలంలోని ఏ ఒక్క పని ప్రదేశంలోనూ ఈ నిబంధనలు అమలు కావడం లేదు. వేసవి కాలం ముంచుకొస్తున్నా కూలీలకు నీడ కల్పించే టెంట్లు ఎక్కడా కనిపించడం లేదు. ఎండలో మాడుతూనే కూలీలు మట్టి తీయాల్సిన దుస్థితి నెలకొంది.

**తేనెటీగల దాడి చేసినా.. అటెండీలే దిక్కు!**

పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గాయపడినా, తేనెటీగలు దాడి చేసినా కనీసం ప్రథమ చికిత్స చేసే 'మెడికల్ కిట్లు' అందుబాటులో లేవు. ఇటీవల కొన్ని చోట్ల తేనెటీగలు దాడి చేయగా, కిట్లు లేకపోవడంతో కూలీలు వేరే గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్దకు పరుగులు తీయాల్సి వచ్చింది. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వమిచ్చిన కిట్లు, టెంట్లు ఎటుపోతున్నాయని కూలీలు నిలదీస్తున్నారు.

**నిర్లక్ష్యం నీడన 'ఫీల్డ్' పాలన..**

ప్రభుత్వం నుండి వచ్చే నిధులను వసతుల సామాగ్రి ఎక్కడకు వెళ్తోంది? నిధుల వినియోగంలో పారదర్శకత ఏది? అని కూలీలు వెల్లడిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కనీసం తాగడానికి నీళ్లు కూడా కరువయ్యాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని, కూలీలకు చట్టబద్ధమైన వసతులు కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## జమ్మికుంటలో ఘనంగా మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్డి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - ఎంహెచ్డి పతాక ఆవిష్కరణ

**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్**

జమ్మికుంట ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం ఆబాది జమ్మికుంటలో మాదిగ హక్కుల దండోరా ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంహెచ్డి నాయకులు హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, మాదిగల ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక హక్కుల సాధన కోసం ,దండోరా ఉద్యమం నిరంతరం పోరాట పతం పోరాటపదంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో స్పష్టమైన పోరాటం చేసి వాటిని సాధించుకోవడం జరిగిందని మాదిగల హక్కులకు ఎక్కడ నష్టం జరిగిన వివిధ రకాల పద్ధతులలో మాదిగ హక్కుల దండోరా తన గళాన్ని గట్టిగా వినిపిస్తూ వస్తుందన్నారు మాదిగల సంక్షేమం సామాజిక న్యాయం సమాన అవకాశాలు సాధన వంటి అంశాలపై ఉద్యమం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఉద్యమ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహిస్తూ హక్కుల సాధన దిశగా పోరాటాన్ని బలోపేతం చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు .ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, దొడ్డే దిలీప్, దొడ్డే అరుణ్ కుమార్, శనిగరపు అజయ్ కుమార్, అభిరామ్, వీరెల్లి శ్రీమాన్ ,నరేష్, వీరల్లి సమ్మయ్య, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.




## డంప్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే వెనక్కు తీసుకోవాలి

**- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**

**హుజురాబాద్ పట్టణ బి జె పి శాఖ అధ్యక్షుడు తూర్పాటి రాజు**

హుజురాబాద్ ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంప్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు నాయకత్వంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు ధర్నా చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చెత్తనంతటినీ హుజూరాబాద్‌కు తరలించడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ ఏర్పాటు వల్ల గాలి, నీరు కలుషితమై ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలోని విలువైన వ్యవసాయ భూములు కూడా నిరుపయోగంగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు కోలుగురి సుమలత సుమన్, అనురాగ్, రోహిత్, లక్ష్మిదుర్గ, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అంకతి వాసు, దామెర అనురాగ్, సర్పంచ్ కందుగుల మహేష్, బోరగాల సారయ్య, పవన్ కుమార్, కురిమిళ్ల శ్రీధర్, మోటపోతుల రాకేష్, ఎర్ర శ్రీధర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26వ వార్డ్ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి దంపతులకు ఘన సన్మానం



హుజురాబాద్ ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 26వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి దంపతులను బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ కేసిరెడ్డి దంపతులు హ్యాట్రిక్ విజయాన్ని అధిగమించి వరసగా నాలుగవసారి కౌన్సిలర్ గా ఘన విజయాన్ని సాధించి చరిత్రను సృష్టించడంతోపాటు 26వ వార్డు ప్రజల హృదయములో సుస్థిర స్థానాన్ని దక్కించుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. తాము ఇంతకుముందు సాధించిన అభివృద్ధికి తోడుగా వార్డులోని ప్రజలందరికీ తోడునీడగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరినారు. అంతేకాకుండా తమ సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి పునాదిగా ఉండే విధంగా పనిచేస్తూ ఒక ఉత్తమమైన కౌన్సిలర్ గా ఎదిగి 26వ వార్డు ప్రజలతో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజల మనసును దోచుకోవాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉప సర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం కన్వీనర్ వన్నాల శివాజీ, చీకట్ల సమ్మయ్య ,బొడ్డు అయిలయ్య, తిరునగరి రమేష్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి మరియు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇస్తామన్న రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ**

కరీంనగర్,ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన బహిరంగ లేఖ రాశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ యాసంగి మొదలై 2 నెలలైనా రైతు భరోసా పథకం వేయకపోవడం ఏమిటి? మున్సిపల్ ఎన్నికలైపోయిన వెంటనే రైతు భరోసా పైసలు వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడ సభలో మీరే ప్రకటించారు కదా అన్నారు.ఎన్నికల ముందు హామీలివ్వడం,తరువాత మాట తప్పడం మీకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షలమందికి పైగా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు.తక్షణమే రెండు విడతలతో పాటు.మూడో విడుతతో కలిపి రూ.27 వేల కోట్లు బకాయిలివ్వాలి అన్నారు.9 రోజుల్లో రూ.9వేల కోట్లు వేశామని గత 9 నెలలుగా ప్రగల్భాలు చెప్పుకోవడం తప్ప రైతులకు ఒరగబెట్టిందేమిటి నిధులు విడుదల చేయని పక్షంలో బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.

## మేయర్‌ను ఘనంగా సన్మానించిన ఆరెకటిక సంఘం



పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి. 27 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం మేయర్ మహంకాళి స్వామి ని ఘనంగా. శాలువా తో సన్మానించిన ఆరే కటిక సంఘం. నాయకులు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.బి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నేతృత్వంలో రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు అభివృద్ధి చేయాలని మనసారా కోరారు కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామిని కలిసి, శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆరె కటిక సంఘం అధ్యక్షులు గౌలికర్ రామ్ కోశాధికారి కయల్ కార్ చందు మిరియాల కార్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## చేనేత బీమా పథకం ద్వారా ఐదు లక్షల ఆర్థిక సహాయానికి కృషి; ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తంగళ్ళపల్లి; ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని బింగి సత్యనారాయణ, 27 తేదీ రోజున అనారోగ్యం తో చనిపోగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె.కే మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జాల్గం ప్రవీణ్ (టోనీ) దృష్టి కి గ్రామ సర్పంచ్ గడ్డం రచన చోటు తీస్కొని వెళ్లగా వెంటనే జిల్లా అధికారుల తో మాట్లాడి చేనేత భీమా పథకం ప్రజా ప్రభుత్వం ద్వారా (5 ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లో
మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం.**

**మత్స్య కార్మికులకు పరికరాల పంపిణీ.**

బోయినపల్లి; ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆద్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మోకాళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయవద్దు

**మెడికవర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్,
ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ**



సిరిసిల్ల; ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో మోకాళ్ల నొప్పుల సమస్యలతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రాకేష్ సూచించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోకాళ్ల నొప్పులు ప్రస్తుతం వయో వృద్ధులకే కాకుండా యువతలో కూడా అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఎక్కువసేపు నిలబడటం, అధిక బరువు, క్రీడలలో గాయాలు, కాల్షియం లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రారంభ దశలోనే వైద్యం తీసుకుంటే శస్త్రచికిత్స అవసరం లేకుండా మందులు, ఫిజియోథెరపీ ద్వారా నయం చేసుకోవచ్చన్నారు.మోకాళ్ల లో వాపు, కదిలించేటప్పుడు చప్పుళ్లు రావడం, మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సమస్య తీవ్రమైతే ఆర్థోస్కోపీ వంటి ఆధునిక చికిత్సలతో వేగంగా కోలుకునే అవకాశముందని వివరిం చారు. ప్రస్తుతం మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో తల నుంచి పాదాల వరకు అన్ని రకాల శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య కరమైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణతో మోకాళ్ల సమస్యలను తగ్గించు కోవచ్చని సూచించారు. మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్య నారా యణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాలలు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలు

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)**



జమ్మికుంట ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే): ఎంతో మంది విద్యార్థులకు విద్య బుద్ధులు అందించి ఉన్నత శిఖరాలు చేర్చిన పాఠశాల శ్రీ సరస్వతి శిశుమందిర్ అని మున్సిపల్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున పాఠశాల ఆవరణ లో ప్రస్తుతం విద్యార్థుల సౌకర్యార్థం నూతన తరగతి గదులు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. చైర్మన్ వెంట, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లూ ఒగ్గు రమేష్, శీలం శ్రీనివాస్, దిడ్డీ రాము,చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, కొలకానీ రాజు, పరుశురాం మరియు ఆకుల రాజేందర్, రాజ్ కుమార్, రవీందర్ రావు, ప్రధానాచార్యులు,ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 28 ఫిబ్రవరి 2026



## కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి కేంద్రం నిధులే ఊపిరి పోస్తున్నాయి

### వెంటిలేటర్ పై ఉన్న ఈ ఆసుపత్రికి ఎన్‌ఎచ్‌ఏం నిధులు ప్రాణం పోస్తున్నాయి.

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్లోని జిల్లా ఆసుపత్రిలో సిఎస్ఆర్ నిధులతో అందించిన వైద్య ఉపకరణాలని ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ వైద్య సేవలు మరింత నాణ్యంగా అందించేందుకు ఎన్టిపిసి సహకారంతో ఉపకరణాలను అందించానని తెలిపారు.ఇంకొన్ని పరికరాలు కావాలని స్థానిక ఆసుపత్రి వర్గాలు కోరారని త్వరలోనే వాటిని అందించడానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు.కరోనా సమయంలో ధైర్యంగా పిపిఈ కిట్ వేసుకొని ఆసుపత్రి మొత్తం తిరిగానని అప్పటి వైద్యులు సిబ్బందికి కొండంత మనోధైర్యాన్ని అందించాననే విషయాన్ని గుర్తు చేశారు.ఫ్రంట్ లైన్ ఫ్రంట్ లైన్ వారియర్ గా వారు అందించిన సేవలు చూసి నేను చలించి పోయానని చేతులకు గ్లౌజ్ లేకుండా మూతికి మాస్క్ లేకుండా వాళ్లు నరకయాతన అనుభవించారన్నారు.నేనే ఎంపీ నిధుల నుంచి వాటిని వెంటనే అందించి కరోనా బాధితుల ప్రాణాలు కాపాడ గలిగామనే విషయాన్ని ప్రస్తావించారు.ఏడాదికి సగటున 50 నుంచి 70 కోట్లు కేంద్ర నిధులే ఇక్కడి ఆసుపత్రికి ఎన్‌ఎచ్‌ఏం నిధులు ఇస్తున్నామన్నారు.ఇది మా కేంద్ర ప్రభుత్వానికి పేదలపై ఉన్న అభిమానానికి,నిబద్ధతకు నిదర్శనమన్నారు.సిఎస్ఆర్ నిధులతో కోట్లాది రూపాయల విలువైన పరికరాలను అందిస్తున్నామన్నారు.గతంలో కొన్ని రకాల పరికరాలు లేక పేద వైద్యులు ఇక్కడ చికిత్స అందక ఇతర ప్రాంతాలకు,ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేసేవాళ్లని,ఇక ముందు ఇలాంటి పరిస్థితి ఉండకూడదన్నారు.ఇలాంటి సమస్య ఉండొద్దని ఉద్దేశంతో లాప్రోస్కోపీ,ఈసీజీ మిషన్లు,సిటిజి మిషన్లు ఇతర ఆధునిక పరికరాలను ఈ ఆస్పత్రికి అందించానన్నారు. భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా ఆస్పత్రిని మరింత ఆదర్శమైన హాస్పిటల్లో తీర్చిదిద్దుతానను స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణలో ఈ ఆసుపత్రిలో వైద్య సేవలను ఇంకా మెరుగుపరుస్తానను హామీ ఇచ్చారు.



## కరీంనగర్ లయన్స్ క్లబ్ లో లయన్ బొమ్మ వెంకటేశ్వర్ బ్లాక్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రిలో దివంగత నేత బొమ్మ వెంకన్న పేరు మీద బ్లాక్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,మాజీ హౌస్ ఫెడ్ అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరై మాట్లాడుతూ సామాజిక సేవకు నిదర్శనం లయన్స్ క్లబ్.ఆనాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మ వెంకన్న దూర దృష్టితో రేకుర్తిలో కంటి హాస్పిటల్ ను ఏర్పాటు చేశారు.లక్షల మంది పేదలకు ఉపయోగపడే విధంగా ఈ హాస్పిటల్ సేవలందిస్తుంది.ప్రపంచాన్ని చూసే కళ్ళను ఆరోగ్యంగా ఉంచేందుకు కార్యక్రమాలు చేపడుతుంది.1988 నుండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ఇప్పటి వరకు 8 లక్షల 52 వేల మందికి ఇక్కడ ఓపీ చికిత్స అందించగా 1,21,000 మందికి ఫ్రీగా సర్జరీ అందించడం జరిగింది.95 వేల మందికి మధ్యతరగతి కుటుంబాలకు సర్జరీలు జరిగాయి.9,000 గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది.లయన్స్ క్లబ్ సుహృదయపూర్వకంగా అభినందిస్తున్న, లయన్స్ క్లబ్ లో విద్యా,వైద్యం,తన సేవా కార్యక్రమాల్లో ఎంతో సేవ చేస్తున్నారు. పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు 2010 లో అన్యాక్రాంతమైన స్థలాన్ని అధికారులతో మాట్లాడి నాలుగున్నర ఎకరాలు స్మశాన వాటికకు ఇప్పించడం జరిగింది.లయన్స్ క్లబ్ లేకపోతే ఇక్కడ ఒక యూనిట్ ప్రారంభించి స్థలాన్ని ఇప్పించడం జరిగింది.సామాజిక కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఒక వేదిక.భవిష్యత్ పేదలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగారు.మీపై ఆ దేవుడు ఆశీస్సులు ఎప్పుడు ఉండాలి.మెడికల్ క్యాంపు నిర్వహణలో లయన్స్ క్లబ్ మరింత ముందుకు వెళ్లాలి.లయన్స్ క్లబ్ ను మరింత విస్తరిస్తాం.కరీంనగర్ పట్టణంలో లాస్ట్ క్లాస్ సామాజిక కార్యక్రమాలు మరింత విస్తరించాలి. సామాజిక కార్యక్రమాల పట్ల యువత తక్కువ అట్రాక్ట్ అవుతుంది. యువతను సామాజిక కార్యక్రమాలు భాగస్వామ్యం చేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యక్తిగతంగా,బొమ్మ వెంకన్న సోదరునిగా లయన్స్ క్లబ్ ఏం కోరిన వారికి సేవలు అందిస్తాం.మీకు అండగా ఉంటాం అన్నారు.

## మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన హామ్ వ్యవస్థాపకులు ధనపురి సాగర్

కరీంనగర్,ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):హామ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన కోలగాని శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మెమోటోతో సన్మానించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో హామ్ సంస్థ స్థాపించినప్పుడు ఫౌండర్ కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ ఈరోజు మేయర్ అవ్వడం చాలా సంతోషాన్ని కలుగజేస్తుందని తెలియజేశారు.



## బంజారాల అభ్యున్నతికి బిజెపి పాటుపడుతుంది

### సనాతన ధర్మ రక్షకుడు సేవాలాల్ మహారాజ్

### మతమార్పిడి ప్రయత్నాలను తిప్పి కొట్టాలి.

### లవ్ జిహాదీ చర్యలను హిందూ యువత అడ్డుకోవాలి

### సేవాలాల్ జయంతి వేడుకల్లో బండి సంజయ్ కుమార్

కరీంనగర్,ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే):సనాతన ధర్మ రక్షకుడిగా, హిందు సమాజానికి ఆరాధ్య దైవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అన్ని తరాలకు ఆదర్శనీయుడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.బిజెపి సిద్ధాంతాలు సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు ఒకే విధంగా ఉండేవని ఆయన సనాతన ధర్మాన్ని రక్షించిన తీరు ఆదర్శనీయమని సంజయ్ అన్నారు. తను పాదయాత్ర సమయంలో గిరిజన తండాల్లో ఎక్కువగా పర్యటించానని వారి కష్ట సుఖాలు తనకు తెలుసన్నారు.కేంద్రంలో మోడీ సర్కారు బంజారాల అభ్యున్నతికి పాటుపడుతుందని చెప్పారు. మహారాష్ట్రలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనూ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు బడ్జెట్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని కొనియాడారు.ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసి కేంద్ర



ప్రభుత్వ పథకాలను కూడా గిరిజనులకు అందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ హయంలో తండాలను పంచాయతీలుగా మాత్రమే చేసి వదిలి పెట్టారని మౌలిక వసతులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.తాను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గిరిజన తండాల్లో బోర్లు వేయిస్తూ తాగునీటి సమస్యను మౌలిక వసతుల్ని కల్పించాననే విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం బంజారా సమాజం జాగృతం కావలసిన సమయం ఆసన్నమైందని బండి సంజయ్ కోరారు.కొందరు మతమార్పిడి కి ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని సూచించారు.ఏ మతంలో పుట్టాలనేది దైవ నిర్ణయం అని ఆ దైవ నిర్ణయాన్ని ధిక్కరించిన వారి కి దేవుడు తగిన శిక్ష వేస్తాడన్నారు.మతం మారే వాళ్లను దేవుడు సహించడన్నారు.లవ్ జిహాది కేసులు ఇటీవల చాలా పెరుగుతున్నాయని ఇదంతా ఒక వర్గం వాళ్ళు ప్రణాళిక ప్రకారం చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. హిందూ సమాజంలోని అమ్మాయిలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



## సంత్ రవిదాస్ ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త

### సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ పుస్తకావిష్కరణ

కరీంనగర్, ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):సంత్ రవిదాస్ 15-16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త,సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు. సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం కరీంనగర్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం,మతం, లింగ బేధాలను వ్యతిరేకించారని, మనుషులందరూ సమానమని,తన భక్తి గీతాలు, అద్వైత బోధనలత, భగవంతుడు ఒక్కడే అని సమానాత్వాన్ని బోధించారన్నారు. సంత్ రవిదాస్ రాసిన భజనలు, శ్లోకాలు,సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంద్ సాహిబ్ లో చోటు చేసుకున్నాయన్నారు.భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చునీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు,ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు.మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని, ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్,చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం,దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్,సుందరగిరి సందీప్,దేవరకొండ నరేష్ బాబు, దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ పాల్గొన్నారు.ద



## సీనియర్ సిటిజన్లు కలిసిమెలిసి ఉండటం వారి ఆయు ప్రమాణాన్ని పెంచుతుంది

### డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్,ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే):ప్రశాంత వాతావరణంలో ఒకరికి ఒకరు తోడుగా కలిసి సీనియర్ సిటీజన్ లు ముచ్చటించుకోవడం చాలా సంతోషకరమని నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.కరీంనగర్ నగరంలోని 42 వ డివిజన్ భగత్ నగర్ డే కేర్ సెంటర్ లో ప్రణామ్ సీనియర్ సిటీజన్ల క్రీడల బహుమతుల ప్రధానం కార్యక్రమానికి శుక్రవారం రోజు డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వహించిన షెటిల్,క్యారమ్,చెస్ ఇండోర్ క్రీడల్లో విజేతలకు సునీల్ రావు తన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఉన్నత మైన ఉద్యోగాలు చేసి,పదవి విరమణ అనంతరం సీనియర్ సిటిజన్లుగా డే కేర్ సెంటర్ లో గడపడం చాలా సంతోషం అన్నారు.ఒకరికి ఒకరు కలిసి మెలిసి సాదక బాధకాలను ముచ్చటించుకోవడం,కష్ట సుఖాలను పంచుకొవడం ఆదర్శం అన్నారు. ఎల్లప్పుడు సీనియర్ సిటీజన్ల ఇలాగే కలిసి ఉండాలని డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సూచించారు. ఇలాంటి వాతావరణంలో సిటిజన్లు గడపాలనే ప్రధాన ఉద్దేశంతో నాడు డే కేర్ సెంటర్ ను ప్రారంభం చేసి కావల్సిన సౌకర్యాలు కల్పించామని తెలిపారు.డే కేర్ సెంటర్ ద్వారా ఇలాంటి క్రీడలను నిర్వహించుకోవడం చాలా సంతోషం అన్నారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం,ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. ఇలాంటి ఇండోర్ క్రీడలను సీనియర్ సిటీజన్ల రాబోయే రోజుల్లో కూడా ఏర్పాటు చేస్కోని.మానసిక ఇబ్బదులను దూరం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ గౌరవ అధ్యక్షులు ఉచ్చిడి మోహన్ రెడ్డి,ఇన్చార్జి అధ్యక్షులు మోసం అంజయ్య,ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి,ట్రెజరర్ చింతల సత్యనారాయణ,జెయింట్ సెక్రెటరీ ఉప్పల రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులుగా సత్తినేని శ్రీనివాస్ నియామకం

కరీంనగర్,ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే):తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా మంకమ్మతోటకు చెందిన సత్తినేని శ్రీనివాస్ ను రాష్ట్ర ఛైర్మన్ సీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారులందరినీ సంఘటితం చేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

### మేయర్ కొలాగాని శ్రీనివాస్



కరీంనగర్,ఫిబ్రవరి 27(వాయిస్ టుడే):మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి దిశలో ముందుకు పయనించాలని కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలాగాని శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తీగలగుంటపల్లిలో కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యత్వన్ని మేయర్ కోలగాని శ్రీనివాస్ చే చేపించి అనంతరం మున్నూరు కాపు డైరీనీ బహుకరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలాగాని శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు ఐక్యత సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు.కరీంనగర్ లో అత్యధిక శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు.మున్నూరు కాపులందరినీ సంఘటితశీ చేసి ఏకతాటిపై నడిపించేందుకు సభ్యత్వం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి బలమైన శక్తిగా తయారుకావాలన్నారు. మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందుకు సాగలన్నారు. మున్నూరు కాపులందరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి మున్నూరు కాపులందరినీ సంఘటిత పరిచలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కూరగాయల తిరుపతి,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేనీ శ్రీనివాస్,మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్యులు ముప్పిడి సునీల్,మండల కన్వీనర్ ఆవుల శ్రీనివాస్,కర్ర రామలింగశీ,బాకం శ్రీనివాస్ మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.



## విలాసాగర్ ఒకటవ అంగన్వాడి కమిటీ ఏర్పాటు

బోయినపల్లి ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే ప్రతినిధి): విలాసాగర్ -1, అంగన్వాడి సెంటర్ లో ¬ూవీజ కమిటీ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రంలో ఒకపూట సంపూర్ణ భోజనం గర్భిణీ స్త్రీలు తప్పకుండా చేయాలని, గర్భిణి బాలింతల స్థితి పెంపొందించుట కు తక్కువ బరువుతో పుట్టిన పిల్లల సంఖ్య, శిశు మరణాల సంఖ్య మొదలగు అంశాలపై 11 మందితో కూడిన ¬ూవీజ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య మరియు ఉప సర్పంచ్ పోత్తూరీ శైలజ ,వార్డ్ సభ్యులు దమ్మ వెంకటరమణ ,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , ఏఎన్ఎం సునీత , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడి టీచర్ గొట్ల శైలజ , ఆశ కార్యకర్తలు గాలి పెల్లి లత మరియు ముదిగంటి సుజాత అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యంలా కవిత కుట్రదారులకు చెంపదెబ్బ కోట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్,ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే):కరీంనగర్ లో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరం.కవితపై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం సంతోషకరమైన విషయం సిపిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని వారు అన్నారు.ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవితతో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు.నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది అని చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెంప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar,Editor: Kotha Laxman.